


# ఉత్సాహ భరితంగా అశ్వవాహన సేవ, దోపు ఉత్సవం

హాజరైన చిన జీయర్‌స్వామి

నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

సోమవారం 24, మార్చి 2025 | 16 పేజీలు



గతంలో పనిచేసిన వీఆర్ఏ, వీఆర్వోలకు అవకాశం

గ్రామ రెవెన్యూ వ్యవస్థ పునరుద్ధరణ

హర్షం వ్యక్తం చేస్తున్న గతంలో పనిచేసిన వీఆర్ఏ, వీఆర్వోలు

# కొలువుదీరనున్న.. గ్రామ పాలనాధికారులు

పోస్టులు మంజూరు చేసిన ఆర్థిక శాఖ

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)
ఇక గ్రామాలకు రెవెన్యూ విధులను నిర్వహించేందుకు గాను గ్రామ పాలన అధికారులు రానున్నారు. ఈ మేరకు ఆర్థిక శాఖ పోస్టులు మంజూరు చేస్తూ నిర్ణయం తీసుకుంది. గ్రామాల స్థాయిలో రెవెన్యూ వ్యవస్థను పునరుద్ధరించేందుకు ప్రభుత్వము చర్యలు తీసుకుంటూ గ్రామీణ ప్రజలకు సేవలు అందించేందుకు గాను గ్రామ పాలన అధికారి(జిపిఓ) పేరుతో అధికారులు ప్రజలకు






2 లో..



# కళ్యాణలక్ష్మికి కాసుల.. కటకట

## లబ్ధిదారులకు తప్పని నిరీక్షణలు

భువనగిరి, ప్రభాతవార్త :
కళ్యాణలక్ష్మి పథకానికి కాసుల కొరత నెలకొంది. నిధుల లేమీతో గత కొంతకాలంగా లబ్ధిదారులకు కాసులు అందకుండా పోతుండడంతో నిత్యం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ ప్రదక్షణలు చేస్తూనే ఉన్నారు. ఇదిలా ఉండగా నిరుపేద దళిత, గిరిజన, బీసీ ఓబీసీ కులాలకు చెందిన యువతుల వివాహాల కోసం గత ప్రభుత్వం అక్టోబర్ 02,2014న కళ్యాణ లక్ష్మి పథకానికి అంకుకార్పణ చేసింది. తొలుత కళ్యాణ లక్ష్మి పథకం కింద 51వేలు అందుతుండేది. దానిని మార్చి 13,2017న రూ.75,116లకు పెంచారు. మార్చి 19,2018న కళ్యాణలక్ష్మి నిధులను రూ.1,00,116లకు పెంచారు. ప్రభుత్వం పెండ్లి చేసుకున్న యువతకులకు కళ్యాణ లక్ష్మి పథకం కింద 1,00,116లతో పాటు తులం బంగారం అదనంగా ఇస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో

అధికారుల అలసత్వంతోనే కార్యాలయంలో మగ్గుతున్న అర్జీలు

చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం

2 లో..



# ఘోర రోడ్డు ప్రమాదం

ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృతి

ఆరుగురికి గాయాలు

శుభకార్యానికి హాజరై వెళుతుండగా ప్రమాదం

మృతులు మహబూబాబాద్ జిల్లా వాసులు

క్షతగాత్రులకు కొనసాగుతున్న చికిత్స

ప్రమాదంలో భార్య, భర్త, కూతురు మృతి

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)
సూర్యాపేట జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. శుభకార్యానికి వెళ్లి తిరిగి హైదరాబాద్ ప్రయాణిస్తుండగా ప్రమాదం చోటుచేసుకుంది. ఖమ్మం వెళ్తున్న ఆర్టీసీ బస్సు,కారు ఎదురెదురుగా బలంగా ఢీకొట్టడంతో అక్కడికక్కడే ముగ్గురు మృతి చెందగా ఆరుగురు గాయపడ్డారు.

2వ పేజీలో..

# బెల్ట్ దందా?



మునుగోడు, ప్రభాతవార్త

2వ పేజీలో..

ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ఆదేశాలు బేఖాతరు

ప్రశంసల కోసమేనా మహిళలతో ర్యాలీలు

కిరాణం ముసుగులో మద్యం సీసాల అమ్మకం

ఎమ్మార్పీ ధర కంటే అదనంగా బాదుడు

కనిపించని ఎక్సైజ్ శాఖ అధికారులు

## కొలువు తీరనున్న గ్రామ పాలన అధికారులు

(మొదటి పేజీ తరువాయి..)

అందుబాటులోకి రానున్నారు. ఇంతకుముందు రెవెన్యూ శాఖలో వీఆర్వో వీఆర్ఏలుగా పనిచేసిన వారికి న్యాయం చేస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం ఎట్టకేలకు మాట నిలుపుకుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర మంత్రివర్గం ఈనెల 6న సమావేశమై వీరి నియామకానికి ఆమోదం తెలిపింది. రాష్ట్రవ్యాప్తంగా 10,954 జీపిఓ పోస్టులను మంజూరు చేస్తూ ఆర్థిక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. త్వరలో వీరందరినీ గ్రామ పాలన అధికారులుగా నియమించనున్నారు. ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా విధులను నిర్వహిస్తారు. గతంలో పనిచేసిన వీఆర్ఏ వీఆర్వోలకు గ్రామ పాలన అధికారులుగా నియమించేందుకు అవకాశం కలిపిస్తారు. మిగిలిన పోస్టుల్లో కొత్త వారికి ప్రత్యక్ష నియామకాలు చేస్తారు. ఈ మేరకు దరఖాస్తులు కూడా స్వీకరించిన సంగతి తెలిసిందే. గత కొంతకాలంగా రెవెన్యూ శాఖలో పనిచేస్తున్న రెవెన్యూ ఇన్స్పెక్టర్లు వీఆర్వోల విధులను నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. గత ప్రభుత్వము వీఆర్వోల వ్యవస్థను రద్దు చేయడంతో పనిచేస్తున్న వారందరినీ వివిధ శాఖలకు కేటాయిస్తూ బదిలీ చేశారు. ఇప్పటికీ వీఆర్వోలుగా పనిచేసిన వారంతా విద్య, ఇరిగేషన్, ఆర్ అండ్ బి తదితర శాఖల్లో పనిచేస్తున్న సంగతి తెలిసిందే. వారు కూడా గత కొంతకాలంగా తమను సొంత శాఖకు పంపాలని ఆందోళనలు చేస్తున్నారు. కోర్టులను కూడా ఆశ్రయించారు. రాష్ట్ర ప్రభుత్వానికి, మంత్రులకు, ఉన్నతాధికారులకు వినతి పత్రాలు అందజేశారు. ఎట్టకేలకు వారి పోరాటానికి ఫలితం కలిగింది. భూమి హక్కులు, విద్యా అర్హత ధ్రువీకరణ పత్రాల జారీ విచారణలు పథకాలకు అర్హుల ఎంపిక భూ సర్వేలో సహాయం విపత్తుల సమాచారం తెలియజేయడం ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం చేసే కీలక బాధ్యతలను ప్రభుత్వము జీపిఓలకు అప్పగించనుంది. గత ప్రభుత్వము2020 సంవత్సరంలో వీఆర్వో వ్యవస్థను 2022లో వీఆర్ఏల వ్యవస్థను రద్దు చేసిన సంగతి తెలిసిందే. నాటి నుంచి తొలగింపుకు గురైన వారంతా అన్ని రకాల ప్రయత్నాలు చేశారు. రెవెన్యూ సంఘాలు కూడా వారిని రెవెన్యూ శాఖలోకి తీసుకోవాలని పట్టు పట్టారు. ఈ పోస్టుల్లో కొత్త వారిని భర్తీ చేస్తే ప్రభుత్వ ఖజానా పై భారంపడే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వము గతంలో పనిచేసిన వీఆర్ఏ వీఆర్వోలను జీపివోలుగా నియమించేందుకు నిర్ణయించింది. రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వారికి న్యాయం చేసేందుకు ఎనలేని కృషి చేశారు. మంత్రి శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా చూసినట్లు రెవెన్యూ ఉద్యోగుల సంఘాల నాయకులు పేర్కొన్నారు. వీఆర్వో వీఆర్ఏలను గ్రామ పాలన అధికారులుగా నియమించిన తర్వాత ఖాళీగా ఉన్న పోస్టుల్లో దరఖాస్తులు చేసుకున్న వారికి అవకాశం ఇవ్వనున్నారు. ఇంటర్ డిగ్రీ విద్యా అర్హతలతో దరఖాస్తులు చేసుకున్నారు. ఎలాంటి షరతులు రాత పరీక్ష లేకుండా వారిని తీసుకోవాలని రెవెన్యూ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. కొత్త పోస్టల్ సృష్టించి భర్తీ చేస్తున్న నేపథ్యంలో గతంలో పనిచేసిన ఉద్యోగులకు నేరుగా అవకాశం కల్పిస్తే న్యాయపరమైన చిక్కులు వచ్చే అవకాశం ఉండటంతో రాత పరీక్ష ద్వారా అవకాశం కల్పిస్తే బాగుంటుందని భావిస్తున్నారు. మిగిలిన పోస్టులకు మాత్రం నేరుగా నియామకాలు చేసే ప్రక్రియకు శ్రీకారం చుట్టనున్నారు. సమస్య పరిష్కారానికి కృషిచేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రెవెన్యూ మంత్రి శ్రీనివాసరెడ్డికి పూర్వ వీఆర్వోలు వీఆర్ఏలు రెవెన్యూ ఉద్యోగ సంఘాల నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో గ్రామాలకు కొత్తగా గ్రామ పాలన అధికారులు రానున్నారు. సూర్యాపేట జిల్లా లో 475 గ్రామ పంచాయతీలు ఉండగా కొత్తగా 11 గ్రామపంచాయతీలు ఏర్పాటు చేశారు. నల్లగొండ జిల్లాలో 844 గ్రామపంచాయతీలు ఉండగా కొత్తగా 24 గ్రామపంచాయతీలను ఏర్పాటు చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో 421 గ్రామపంచాయతీలు ఉండగా కొత్తగా ఏడు గ్రామపంచాయతీలను ఏర్పాటు చేశారు. ఆయా గ్రామాల్లో సాధ్యమైనంత తొందరలో గ్రామ పాలన అధికారులు కొలువుదీరనున్నారు. వీఆర్ఏలు వీఆర్వోలను తొలగించిన తర్వాత రెవెన్యూ వ్యవస్థ గాడి తప్పింది. రెవెన్యూ శాఖలో పనిచేస్తున్న రెవెన్యూ ఇన్స్పెక్టర్ ల పై భారం పడింది. వీఆర్వోలు చేయాల్సిన విధులను రెవెన్యూ ఇన్స్పెక్టర్లు చేయాలంటే తలకు మించిన భారంగా తయారైంది. వివిధ రకాల విధులను క్షేత్రస్థాయిలో నిర్వహిస్తున్న వీఆర్వో వీఆర్ఏల వ్యవస్థను గత ప్రభుత్వము రద్దుచేసి రెవెన్యూ వ్యవస్థను దెబ్బతీసిందని పలువురు విమర్శిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో గ్రామాలకు గ్రామ పాలన అధికారులు వస్తుండడంతో సమస్యలు త్వరితగతిన పరిష్కారం కానున్నాయి.

## కళ్యాణ లక్ష్మికి కాసుల కటకట

(మొదటి పేజీ తరువాయి..)

హామీ ఇచ్చింది. అధికారంలోకి వచ్చి 16 నెలలు గడిచిపోతున్నా తులం బంగారం అమలులోకి రాలేదు. గత ఏడాది కాలంగా మీ సేవా కేంద్రాల ద్వారా ఆడబిడ్డలకు పెండ్లిండ్లు చేసిన తల్లిదండ్రులు మీ సేవా కేంద్రాల ద్వారా షాదీ ముబారక్, కళ్యాణలక్ష్మి, ఆర్థిక సహాయం కోసం దరఖాస్తులు చేశారు. ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా సుమారుగా 81.33కోట్ల విలువ చేసే చెక్కులను లబ్ధిదారులకు అందించాల్సి ఉంది. నల్గొండ జిల్లా పరిధిలో 5352 కళ్యాణలక్ష్మి దరఖాస్తులు వస్తే అందులో 4161 పెండింగ్, షాదీముబారక్‌లో 381 మంది దరఖాస్తులు చేస్తే అందులో 262 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. అదే యాదాద్రి భువనగిరి జిల్లాలో కళ్యాణలక్ష్మీ పథకం కింద 1756 మంది దరఖాస్తులు చేసుకుంటే అందులో 1112 దరఖాస్తులు పెండింగ్‌లో షాదీముబారక్‌లో 113 మంది దరఖాస్తులు చేసుకుంటే 21 మంది లబ్ధిదారుల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. అదే సూర్యాపేట జిల్లాలో 3215 మంది లబ్ధిదారులు కళ్యాణలక్ష్మీ పథకం కింద దరఖాస్తులు చేసుకుంటే వాటిలో 2313 మంది దరఖాస్తులు పెండింగ్‌లోనే, షాదీముబారక్‌లో 177 మంది దరఖాస్తులు చేసుకుంటే అందులో 95 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నట్లు అధికారుల గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా 10,323 దరఖాస్తులు కళ్యాణలక్ష్మీ పథకం కింద అందాయి. ఇదిలా ఉండగా ... యాదాద్రి భువనగిరి జిల్లాలో కళ్యాణలక్ష్మి పథకంలో పెండ్లి చేసిన ఆడబిడ్డల తల్లిదండ్రులు మీ సేవా కేంద్రాల ద్వారా దరఖాస్తులు చేసుకున్న అర్హీలను సత్వరమే పంపించాలని జిల్లా కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేస్తున్న జిల్లా పరిధిలోని కొన్ని తహసిల్దార్ కార్యాలయాల్లో పేరుకుపోతున్నాయి తప్ప లబ్ధిదారుల సమస్యలు మాత్రం తీరడం లేదు. చాలా మండలంలో కళ్యాణలక్ష్మి దరకాస్తులను ఉన్నతాధికారులకు నివేదించడంలో స్థానిక రెవెన్యూ శాఖ సిబ్బంది నిర్లక్ష్యం చూపుతుందన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా నిధుల లేమితో నిలిచిపోయిన దరఖాస్తుల లబ్ధిదారులకు సకాలంలో కాసులు విడుదల చేసి రెవెన్యూ కార్యాలయాలలో అధికారుల అలసత్వంతో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను సత్వరమే పరిష్కారం చూపేందుకు జిల్లా ఉన్నతాధికారులు ఏ మేరకు చొరవ చూపుతారో వేచి చూడాల్సిందే.

## గ్రామాలల్లో బెల్ట్ దందా...?

మునుగోడు ప్రభాతవార్త

గ్రామాలలో ఎక్కడ పడితే అక్కడ మద్యం దొరకడంతో ప్రజలు మద్యానికి బానిసలు అవుతూ అనారోగ్యం బారిన పడి ఆర్థికంగా కుటుంబాలు చిన్న భిన్నం అవుతూ కానరాని లోకాలకు వెళ్తున్న ఎన్నో దురదృష్టకరమైన సంఘటన చూసి చలించిపోయిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మునుగోడు నియోజకవర్గం లోని గ్రామాలలో బెల్టు షాపులను నిషేధానికి శ్రీకారం చుట్టారు. స్వచ్ఛందంగా బెల్టు షాపులు మూసివేస్తే ఆ గ్రామ అభివృద్ధికి 10 లక్షల రూపాయలు నిధులు కేటాయిస్తారని హామీ ఇవ్వడమే కాకుండా బంద్ చేసిన బెల్ట్ షాపు నిర్వాహకులతో పాటు ఆ గ్రామ నాయకులను సైతం శాలువలతో సన్మానించిన విషయం విధితమే... అలా గ్రామాలల్లోని బెల్టు షాపులు మూసివేతతో మునుగోడు మండలంలో మార్పు మొదలైందని అనుకునే లోపే... మళ్లీ గ్రామాలల్లో బెల్ట్ షాపుల దందా ప్రారంభమైంది. విచ్చలవిడిగా అమ్మకాలు జరుగుతున్న పట్టించుకునే నాధుడే లేకుండా పోయారని .. అసలు ఎక్సైజ్ శాఖ అధికారులు ఉన్నారా ? ఉంటే నిద్ర మబ్బుల్లో ఉన్నారా అనే విమర్శలు వినిపిస్తున్నాయి. అసలు అధికారులు గ్రామాలలో కనిపించడం లేదని.. బెల్టు షాపులలో తనిఖీలు నిర్వహించడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. గ్రామాలల్లో పేరుకు మాత్రమే మద్యపాన నిషేధం...? జరిగింది. కానీ కిరాణం షాపుల ముసుగులో మద్యం సీసాల అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. ఒక్కొక్క మద్యం సీసాకు మార్కెట్ ధర కంటే 30 నుంచి 40 రూపాయలు అదనంగా వసూలు చేస్తూ మద్యం ప్రియుల జేబులు గుల్ల చేస్తున్నారు. ఇంట్లో



ఫైల్..

నుంచి బెల్ట్ షాప్ లకి వెళ్లాల్సిన అవసరం లేకుండానే 50 నుంచి 100 రూపాయలు అదనంగా ఇస్తే చాలు ఇంటి వద్దకే వచ్చి మద్యం సప్లై చేస్తున్నారని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు... ఇప్పటికైనా ఎక్సైజ్ శాఖ అధికారులు విస్తృత తనిఖీలు నిర్వహించి చర్యలు చేపట్టాలని మండలంలోని ప్రజలు కోరుకుంటున్నారు.ఎమ్మెల్యే ఆదేశాలు బేఖాతరు మునుగోడు నియోజకవర్గం లో మద్యపానం నిషేధం చేసి తెలంగాణ రాష్ట్రానికి మునుగోడు ను రోల్ట్ మోడల్ గా చూపించాలన్న గొప్ప సంకల్పంతో ప్రతి గ్రామంలో బెల్టు షాపు నిర్మూలన చేయాలని అందుకు ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త సైనికుల పనిచేయాలని బూత్ కమిటీలను సైతం ఏర్పాటు చేశారు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి. మద్యం విక్రయాలను నిర్మూలించాలనే నిర్ణయాన్ని ప్రతి ఒక్కరు గౌరవించి స్వచ్ఛందంగా బెల్టు షాపులను బంద్ చేయాలని పిలుపునిచ్చారు. అందుకు ఎక్సైజ్ శాఖ, పోలీస్ శాఖ చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు.. కానీ నేడు ఎమ్మెల్యే ఆదేశాలను బేఖాతరు చేస్తూ ఆయన ఆశయానికి తూట్లు పొడిచినట్లు గ్రామాలలో 4 నుంచి 5 కిరాణం షాపులు బెల్ట్ దందాను సాగిస్తున్నారు. ఇందుకు వైన్స్ షాపుల యజమానులు సహకరించడం గమనించదగ్గ విషయం.. ఎమ్మెల్యే వైన్ షాపుదారులను మందలించినప్పటికి అక్రమ సంపాదన ధ్యేయంగా వైన్ షాప్ యజమాన్యం ఉన్నట్లుగా అనేక ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. ఇంత జరుగుతున్న ఎక్సైజ్ శాఖ అధికారులు మాత్రం తమకేం పట్టనట్లుగా వ్యవహరించడం పలు అనుమానాలకు తావిస్తుందని తెలుస్తుంది.మహిళలతో ర్యాలీలు ఎమ్మెల్యే ప్రశంసాలేకానగత పది సంవత్సరాలలో గ్రామాలలో మద్యం తాగి చనిపోయిన వాళ్ళ సంఖ్య చూస్తే బాధగా ఉందని చిన్న వయసులోనే భర్తలను కోల్పోయి కుటుంబ భారాన్ని మోయలేక చాలా మంది మహిళలు ఇబ్బందులు పడుతున్నారని మునుగోడు మండలంలో మద్యపాన నిషేధం చేయడమే లక్ష్యంగా ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి నడుం బిగించారు. ఇందులో భాగంగానే ప్రతి బూతులో మహిళలను కమిటీ సభ్యులుగా తీసుకున్నారు... కానీ కొంతమంది రాజకీయ స్వార్థ నాయకులు తమ ఎదుగుదల కోసం ఎమ్మెల్యే ప్రశంసల కోసం మహిళలను అడ్డుపెట్టుకొని గ్రామాలలో మద్యపానం నిషేధం చేయాలంటూ నినాదాలు చేస్తూ ర్యాలీలు నిర్వహించారు.. తమ తమ పలుకుబడులతో బలవంతంగా బెల్ట్ షాపులను బంద్ చేయించి స్వచ్ఛందంగా బెల్టు షాపులు నిర్వాహకులు బంద్ చేయడానికి ముందుకు వచ్చారని గొప్పలు చెప్పుకుంటూ ఎమ్మెల్యే దగ్గర మార్కులు సంపాదించుకున్నారు.. కానీ గ్రామాలల్లో పోలీసులు బెల్టు షాపులపై తనిఖీ చేసి కేసులు నమోదు చేసిన మధ్యవర్తిత్వం చేసి బెల్టు షాపుల నిర్వాహకులకు అండగా ఉంటున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. రాజకీయ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు నిజంగా చిత్తశుద్ధితో పని చేయలేదని ఎమ్మెల్యే ఆశయాలను లక్ష్యాన్ని ముందుకు తీసుకెళ్లడంలో పూర్తిగా విఫలం చెందారని మండలంలో అక్కడక్కడ చర్చలు సాగుతున్నాయి... ఇప్పటికైనా ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి నిక్కార్సైన నాయకులను నమ్మి తమ ఆశయాలను ముందుకు సాగించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## ఘోర రోడ్డు ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి..)



సూర్యాపేట జిల్లా చివ్వెంల మండలం బీబీ గూడెం గ్రామ శివారులో విజేత పైపుల కంపెనీ ముందు ఆదివారం సాయంత్రం ఈ ప్రమాదం జరిగింది. ఆత్మకూరు ఎస్ మండలం కోటపహాడ్ గ్రామంలో శుభకార్యానికి హాజరై హైదరాబాద్ వెళ్తుండగా ప్రమాదం జరిగింది. ఖమ్మం ఆర్టీసీ బస్సు, కారు ఎదురెదురుగా బలంగా ఢీకొట్టడంతో మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం కాంట్యపాలెం కు చెందిన గద్దం రవీందర్(34), అతని భార్య రేణుక(28), వారి కూతురు రిషిత(8) అక్కడికక్కడే మృతి చెందారు. కారు నుజ్జు నుజ్జు అయింది. కారులో ఏడుగురు ప్రయాణిస్తున్నట్లు గుర్తించారు. నలుగురు పిల్లల పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం నిమిత్తం సూర్యాపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుడు రవీందర్ హైదరాబాదులో నివాసముంటూ కార్ డ్రైవర్ గా జీవనం కొనసాగిస్తున్నాడు. శుభకార్యానికి వెళ్లి వస్తున్న క్రమంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో కదారి పుష్ప, గంధం మధు, కదారి హర్షిత, గంధం సాన్విక, గంధం గగన్ చందర్, గంధం మల్లికార్జున్, కదారి జస్విన్, గద్దం రిషి కృష్ణ గాయపడ్డట్లు పోలీసులు తెలిపారు. గాయపడ్డ వారికి చికిత్స చేస్తున్నారు. జరిగిన సంఘటన చూసేవారి హృదయాలను కలచివేసింది. జరిగిన సంఘటన తెలవడంతో చుట్టుపక్కల వారు సంఘటన స్థలానికి చేరుకొని జరిగిన సంఘటన పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. చివ్వెంల పోలీసులు విచారణ చేస్తున్నారు. రోడ్డు ప్రమాద స్థలాన్ని ఎస్పీ నరసింహ పరిశీలించారు. అన్ని కోణాల్లో కేసును దర్యాప్తు చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ఎస్పి వెంట డిఎస్పి రవి సిఐ రాజశేఖర్ ఎస్ఐ మహేశ్వర్ తదితరులు ఉన్నారు.

# కాచారం గ్రామంలో పిడుగు పాటుకు రెండు పాడి ఆవులు మృతి

మృతి చెందిన ఆవులను చూసి బోరున విలపిస్తున్న నిరుపేద రైతు నాగయ్య



**దేవరకొండ, మార్చి 23, ప్రభాత వార్త:** మండలంలోని కాచారం గ్రామపంచాయతీలో నిరుపేద రైతు అబ్బనోని నాగయ్య కు చెందిన రెండు పాడి ఆవులు పిడుగుపాటుకు మృతి చెందాయి. శనివారం సాయంత్రం 8 గంటల సమయంలో అకస్మాత్తుగా వచ్చిన ఈదురు గాలులు, ఉరుము మెరుపులతో కూడిన స్వల్ప వర్షంతో పాటు పిడుగు పడింది. చెట్టుకు కట్టేసి ఉన్న రెండు ఆవులు పిడుగుపాటుకు అక్కడికక్కడే మృత్యువాత పడ్డాయి. రెండు పశువులు (ఆవులు) పిడుగుపాటుతో మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. ఆవుల విలువ దాదాపుగా 1 లక్ష 20 వేల రూపాయలు ఉంటుం దని, రైతు అబ్బనోని నాగయ్య కు ఆవులే జీవనాధారం అని గ్రామస్తులు తెలిపారు. సంఘటన స్థలాన్ని గ్రామస్తులు, పరిసర భూముల రైతులు భారీ ఎత్తున సందర్శించి నిరుపేద రైతు అబ్బనోని నాగయ్యను ఓదార్చారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల జరిగే ప్రమాదాలను ప్రభుత్వం గుర్తించి ఇలాంటి పేద రైతులకు వెంటనే ఆర్థిక సాయం అందించి భరోసా కల్పించవలసిన బాధ్యత నేటి ప్రభుత్వాలపై ఉందని గ్రామస్తులు ముక్తకంఠంతో పేర్కొంటున్నారు. బాధితుడు నాగయ్య, అతని కుటుంబ సభ్యులు బోరున విలపిస్తూ అప్పుచేసి ఆవులను కొంటె చివరికి దుఃఖమే మిగిలిందని, తమ జీవనాధారం లేక జీవించే పరిస్థితిని కోల్పోవడం బాధగా ఉందని కన్నీటి పర్యంతమయ్యారు.

## భగత్ సింగ్, రాజ్ గురు,సుఖ్ దేవ్ ల త్యాగం మరువలేనిది

*హాలియా, ప్రభాతవార్త, మార్చి 23:*

స్వాతంత్ర సమరయోధులు భగత్ సింగ్, రాజ్ గురు,సుఖ్ దేవ్ ల త్యాగం మరువలేనిదనీ పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు మందా సైదులు రావు గౌతమ్ అన్నారు. ఆదివారం అనుముల మండలం లోని నాయుడుపాలెం గ్రామం లో షహీద్ భగత్ సింగ్, రాజ్ గురు సుఖ్ దేవ్ ల 94 వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షహీద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల చిత్ర పటానికి పులమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్య వాదుల బారినుండి భారత దేశ స్వాతంత్ర్య సాధన కోసం అలుపెరుగని పోరాటం చేసి తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ఉరి కొయ్యను ముద్దాడి అమరులైన షహీద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల త్యాగం మరువలేనిది, వారి దేశభక్తి నేటి యువతకు స్ఫూర్తిదాయకం అని అన్నారు. కార్యక్రమంలో విశ్రాంత ఏ ఎస్ ఐ యడవెల్లి సోమశంకర్, మాజీ జాతీయ కబడ్డీ క్రీడా కారులు యడవెల్లి రాంబాబు, ఫిజికల్ డైరెక్టర్ చనగళ్ల యల్లయ్య, మాజీ వార్డు సభ్యులు, యడవెల్లి సైదులు,చనగళ్ల శ్రీనివాస్, యడవెల్లి రమేష్, యడవెల్లి సునీత, యడవెల్లి విజయ్, యడవెల్లి మణి తేజ్,మేగావత్ అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## కుందూరు లక్ష్మారెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన... ఎంపీ రఘువీర్ రెడ్డి

**నిడమనూరు ప్రభాతవార్త మార్చి 23** నిడమనూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు కుందూరు లక్ష్మారెడ్డి ఇటీవల కాలంలో అనారోగ్యంతో మృతి మృతి చెందారు. ఆదివారం ఆయన కుటుంబాన్ని పరామర్శించడానికి నల్లగొండఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి నిడమనూరు లో ఉన్న ఆయన ఇంటికి వచ్చి లక్ష్మారెడ్డి కుమారుడైన దేవేందర్ రెడ్డిని పరా మర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకుడు కుందూ రు లక్ష్మారెడ్డి మృతి కాంగ్రెస్ పా.ర్టీకి తీరని లోటని అన్నారు. ఆయన వెంట నిడమనూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం, బార్ అసోసియేషన్ కార్యదర్శి ఉన్నం చిన్న వీరయ్య, సెక్టోరియల్ రైతు మేరెడ్డి వెంకట రాహుల్, మెరుగు మధు, బొల్లం శ్రీను, మంగినపల్లి వెంకటయ్య పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షు లు సతీష్ పాల్గొన్నారు.



## ఈతకు వెళ్లి.. ఇద్దరు యువకులు మృతి

*చిట్యాల రూరల్, మార్చ్ 23, ప్రభాతవార్త :*




సరదాగా ఈతకు వెళ్లిన ఇద్దరు యువకులు మృతి చెందిన ఘటన చిట్యాల మండలం ఏపూర్ గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. నల్గొండ మండలం ముషంపల్లి పరిధిలోని రసూల్ పురకు చెందిన చింతపల్లి రాఘవేంద్ర, వెలుగుపల్లికి చెందిన నలువరాజు నవీన్ కుమార్, నార్కట్ పల్లి మండలం గోపలాయపల్లి గ్రామానికి చెందిన కడెం తరుణ్ అనే ముగ్గురు స్నేహితులు నల్గొండలో ఐటీఐ పూర్తి చేశారు. ఇటీవల మండలంలోని ఏపూర్ గ్రామ శివారులోని డీఈసీ పరిశ్రమలో ఎలక్ట్రీషియన్లు లుగా పనిచేస్తూ అక్కడే ఉంటున్నారు. ఆదివారం సెలవు కావడంతో ముగ్గురు కలిసి బయటకు వెళ్లి తిరిగి వస్తుండగా పరిశ్రమ పరిధిలోని ఓ నీటి గుంట కనిపించగా సరదాగా ఈత కొట్టేందుకు ఈత వచ్చిన నవీన్ అందులోకి దూకాడు. అనంతరం రాఘవేంద్ర, తరుణ్ లు ఈత రాకపోయినా స్నేహితుడు పిలవడంతో అందులోకి దూకారు. దీంతో ఈత రాక నీటిలో మునిగిపోతున్న రాఘవేంద్రను నవీన్ కాపాడబోయే క్రమంలో ఒకరికొకరు పట్టుకోవడంతో రాఘవేంద్ర (21), నవీన్ కుమార్ (23)లు అందులోనే మునిగి చనిపోయారు. తరుణ్ కు అదృష్టవశాత్తు ప్లాస్టిక్ పట్టా చేతికి అందడంతో అతను ప్రాణాలతో బయటపడ్డాడు. తరుణ్ వెంటనే పరి శ్రమలోని సెక్యూరిటీ సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో మృతదేహాలను బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం నల్గొండ ప్రభుత్వాసుపత్రికి తర లించారు. మృతుల బంధువులు, పరిశ్రమ యాజమాన్యం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఎన్. ధర్మా తెలిపారు.

## పట్టపగలు తాళం వేసిన ఇంట్లో చోరీ

నగదు,నగలు ఎత్తుకెళ్లిన దొంగలు

**అనంతగిరి మార్చి 23 ప్రభాత వార్త:** వరుస దొంగతనాలతో మండల ప్రజలు బెంబేలెత్తుతున్నారు.మండల పరిధిలోని ఖానాపురం గ్రామంలోని గుర్తు తెలియని దొంగలు ఇంట్లో తాళాలు పగలగొట్టి లోనికి ప్రవేశించి నగలు,నగదు అపహరించుకు పోయారని బాధిత మహిళలు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా బాధ్యత మహిళలు మాట్లాడుతూ రోజువారిగా పొట్టకోడి కోసం కూలి పనికి వెళ్లి తిరిగి వచ్చేసరికి ఇంట్ల తాళాలు పగలగొట్టి ఉన్నాయని బీరువాలో దాచుకున్న బంగారం, వెండి, నగదును దొంగలు దోచుకు వెళ్లారని అన్నారు.అనంతరం అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ లింగారెడ్డి తన సిబ్బంది తో సంఘటన స్థలానికి చేరుకొని ఆధారాలను సేకరించారు.ఆగంతకులు ఎవరై ఉంటారని విషయంపై ఆరా తీశారు.త్వరలో దొంగలు పట్టుకుంటామని తెలిపారు.గుర్తు తెలియని వ్యక్తులు ఎవరైనా అర్ధరాత్రి అనుమానంగా కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

# నేరాలు-దారుణాలు

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి

*అడ్డగూడూరు, మార్చి 23 ప్రభాతవార్త:*

మండల పరిధిలోని చిర్రగూడూరు గ్రామానికి చెందిన బెల్లం సోమయ్య (60) రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల 20వ తేదీ సాయంత్రం సోమయ్యా తన వ్యవసాయం బావి వద్ద పనులు ముగించుకుని సైకిల్ పై తొర్రూరు వలిగొండ జాతీయ రహదారి వెంట ఇంటికి వస్తుండగా కోటమర్తి గ్రామవాసి సతీష్ ద్విచక్ర వాహనం సోమయ్యాను వెనకనుంచి ఢీ కొట్టడంతో తలకు తీవ్ర గాయాలు కాగా..సూర్యాపేట ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుండి మెరుగైన చికిత్స కొరకు గాంధీ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడి కుమారుడి ఫిర్యాదు మేరకు ద్విచక్ర వాహనదారుడుపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

## ఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్య

*భువనగిరి రూరల్ మార్చి23 ప్రభాతవార్త :*

పట్టణ పరిధిలోని తుక్కాపురం గ్రామంలో వ్యవసాయ భూమి వద్ద తగాదాలతో వ్యక్తి మన స్థాపనకి గురై ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆదివారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. రూరల్ సిఐ సంతోష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం భువనగిరి మండలంలోని తుక్కాపురం గ్రామానికి చెందిన ఎలకొండ సంజీవరెడ్డి, ఎలకొండ నరేందర్ రెడ్డి లు ఇద్దరు అన్నదమ్ములు కాగా నరేందర్ రెడ్డి కి సంబంధించిన వ్యవసాయ భావి వద్ద గుర్తు తెలియని వ్యక్తి పైపులు పగలగొట్టడంతో తన పైపులు సంజీవరెడ్డి కొడుకు నవీన్ రెడ్డి పగలకొట్టాడని శనివారం పెద్దమనుషుల సమక్షంలో పంచాయతీకి పిలిపించి విచారించగా నేను పలగొట్టలేదని నవీన్ రెడ్డి ప్రమాణం చేసి చెప్పినప్పటికీ , నీవే పగల గొట్టావని పదిమందిలో దూషించడంతో మనస్థాపానికి గురైన నవీన్ రెడ్డి తన చావుకు నరేందర్ రెడ్డి కారణమని పలువురికి తన మొబైల్ ద్వారా వాయిస్ మెసేజ్ పెట్టి ఆదివారం తెల్లవారుజామున వ్యవసాయ భావి వద్ద చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు.తన కొడుకు మృతికి కారణమైన నరేందర్ రెడ్డి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తండ్రి సంజీవరెడ్డి రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. తండ్రి సంజీవరెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ పోలీసులు తెలిపారు.

## పేకాట స్థావరంపై పోలీసులు దాడి

**అనంతగిరి ప్రభాత వార్త:** పేకాట స్థావరంపై పోలీసులు దాడి చేసి పేకాట ఆడుతున్న వ్యక్తులను అరెస్టు చేశారు.ఈ ఘటన మండలంలోని గొండ్రి యాల గ్రామ శివారులో శనివారం చోటు చేసుకుంది.ఎస్ఐ నవీన్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం పేకాట ఆడుతున్నారనే సమాచారంతో తన సిబ్బందితో కలిసి పేకాట స్థావరంపై దాడి చేశామన్నారు.ఘటన స్థలంలో హుజూర్నగర్,కోదాడ,లక్కారం, గొండ్రియాల గ్రామాలకు చెందిన 12 మంది పేకాట ఆడుతుండగా 9మంది పరయ్యారు ముగ్గురిని అదుపులోకి తీసుకొని నిందితుల నుంచి రూ"17,910 నగదు,మూడు మొబైల్ ఫోన్లను,ఒక డ్రైవింగ్ లైసెన్స్,రెండు పాన్ కార్డ్స్ స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువత పేకాట, క్రికెట్ ఐపీఎల్ బెట్టింగ్, ఆన్లైన్ గేమ్ ఆడుతూ..యువత భవిష్యత్తు జీవితాలను పాడు చేసుకోవద్దని సూచించారు.పేకాటలో ఆర్థికంగా నష్టపోతారని తెలిపారు. మండలంలోని గ్రామాలలో బెట్టింగ్,పేకాటలకు పాల్పడితే వారి సమాచారం పోలీసులకు ఇవ్వాలని,సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని ఆయన అన్నారు.


**CLASSIFIEDS**

**WANTED**

★ హైదరాబాద్, నల్గొండ గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ మరియు వివిధ ప్రభుత్వ/ప్రైవేట్ రంగ సంస్థలలో సెక్యూరిటీ, శానిటేషన్, పేషంట్ కేర్ సిబ్బంది కావలెను. సంప్రదించవలసిన చిరునామా: ఏ వన్ ఫెసిలిటీ అండ్ ప్రాపర్టీ మేనేజర్స్ ప్రైవేట్ లిమిటెడ్, కాంటాక్ట్ నెంబరు: 9010726783.

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

# భగత్ సింగ్ ఆశయాలు ఆదర్శం కావాలి

*నడిగూడెం, మార్చి 23, ప్రభాతవార్త:*

దేశ స్వాతంత్రం కోసం నవ్వుతూ ఉరితాడును ముద్దాడుతూ తన ప్రాణాలను అర్పించిన విప్లవీరుడు భగత్ సింగ్ అని సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో భగత్ సింగ్ 94 వర్ధంతిని సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ స్వేచ్ఛ, స్వాతంత్రం కోసం మా దేహం ముక్కలైన కానీ ఈ దేశాన్ని ముక్కలు కానివ్వం అంటూ నినదించిన గొప్ప స్వతంత్ర పోరాట యోధులు కామ్రేడ్ భగత్ సింగ్ అన్నారు. భగత్ సింగ్ చిన్నతనం నుండి దేశభక్తి కలిగి ఉన్నాడని అతని త్యాగం బ్రిటిష్ పాలన నుండి



విముక్తి మాత్రమే కోరుకోలేదు అతను సామాజిక విప్లవాన్ని కోరుకున్నాడని ఇంకిలాబ్ జిందాబాద్ నినాదం ద్వారా సమాజంలో ఉన్న అన్ని రకాల అన్యాయాలను తుడిచి పెట్టాలని కోరుకున్నాడని అన్నారు. సామాజిక సమానత్వం రాజకీయ నైతికత ప్రజల హక్కుల రక్షణ రక్షి ంచే సంపూర్ణ స్వాతంత్రం కావాలని కోరుకున్నాడని సమ సమాజ స్థాపన కావాలని పేద, మధ్యతరగతులు తేడాలు లేకుండా కులం, మతం, ప్రాంతం, బేధం లేని సమాజం కోసం ఆయన ప్రాణతాగం చేశాడని ఆయన ఆశయాలకు అనుగుణంగా పనిచేసినప్పుడు మాత్రమే ఆయనకు ఘనమైన నివాళులు అర్పించిన వాళ్ళం అవుతామని అన్నారు. నాటి స్వాతంత్ర సమరయోధులని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం గుర్తింపు లేకుండా పోవాలని చూస్తున్నదని అన్నారు. నేటి సమాజంలో జరుగుతున్న దళితుల మీద బడుగు వర్గాల మీద జరిగే దాడులపై ఆందోళన పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కాసాని కిషోర్, మాజీ వైస్ ఎంపీపీ కొరట్ల శ్రీనివాస్, పిఎసిఎస్ డైరెక్టర్ బీరవెల్లి సుధాకర్ రెడ్డి, సిపిఎం సీనియర్ నాయకులు బీరవెల్లి సీతారాం రెడ్డి, బొడ్డు లక్ష్మీ ్మకాంతం,

## ఘనంగా భగత్ సింగ్ వర్ధంతి.



*కోదాడ, మార్చి 23, ప్రభాతవార్త:*

బ్రిటిష్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించిన భగత్ సింగ్, రాజగురు సుఖదేవ్ ఆత్మ త్యాగాలుఅజరామరమని, ప్రజా చైతన్య వేదిక బాధ్యులు రాయపూడి వెంకటేశ్వరరావు పందిరి నాగిరెడ్డిలు పేర్కొన్నారు. ఆదివారం స్థానిక ఎమ్మెస్ కళాశాలలో భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం మాట్లాడారు. విప్లవం వర్ధిల్లాలి. సామ్రాజ్యవాదం నశించాలని ఇంగ్లాండ్ పార్లమెంటులో భగత్ సింగ్ తో పాటు రాజగురువు సుఖదేవులు నినాదాలు చేశారన్నారు. నేడు మతోన్మాద శక్తులు సమాజాన్ని విచ్ఛిన్నం చేసేందుకు పన్నుతున్న కుట్రలను తిప్పి కొట్టాలన్నారు. స్వాతంత్రోద్యమంలో ఏమాత్రం పాత్రలేని మతోన్మాద శక్తులు రెచ్చగొట్టి నేడు మత ప్రమేయదేశంగా మార్చేందుకు కుయుక్తులు పన్నుతున్నారన్నారు. దేశంలోని విద్యార్థి, యువజన మేధావులు ఈ దుశ్చర్యలకు వ్యతిరేకంగా ఉద్యమించాలన్నారు.. ఈ సమావేశంలో హరి కిషన్ రావు, బడుగుల సైదులు, మస్తాన్, రాపర్తి రామ నరసయ్య, రాఘవరెడ్డి, రాధాకృష్ణ, ఉదయగిరి, వేణు, అప్పిరెడ్డి, బాబు, జాఫర్, లక్ష్మీ ్మనారాయణ, హనుమంతరావు, కాజా రవి పాల్గొన్నారు.

## మునగాలలో భగత్ సింగ్ 96వ వర్ధంతి

*మునగాల మార్చి 23 ప్రభాతవార్త*



బ్రిటిష్ సామ్రాజ్యవాద దాస్య సుఖాలాల నుండి భారతదేశాన్ని విముక్తి చేయడానికి తన ప్రాణాలను తున ప్రాణంగా అర్పించిన మహా మహా నాయకుడు భగత్ సింగ్ అని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు అన్నారుఆదివారం భగత్ సింగ్ 96వ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని సుందరయ్య స్మారక భవనం నందు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశాన్ని బ్రిటిష్ సామ్రాజ్య పాలకుల నుండి విముక్తి చేయడానికి 23 ఏళ్ల చిరు ప్రాయం లోనే భగత్ సింగ్ ఉరికంబానికి చిరునవ్వుతో ప్రాణాలర్పించారు, స్వాతంత్ర పోరాట ఉద్యమంలో భగత్ సింగ్, రాజు గురు, సుఖదేవులు మిలిటెంటుగా ఉద్యమిస్తున్న తరుణంలో లాహోర్ జైల్లో ఉరి తీశారు అని అన్నారు. భగత్ సింగ్ హేతువాద వ్యక్తి, మానవ పరినామం సమాజ పరిణామం శాస్త్రీయంగా విశ్లేషించేవాడని మూఢచారులను తీవ్రంగా వ్యతిరేకించేవాడని అన్నారు. ఈనాటి యువత భగత్ సింగ్ ఆశయాలను ఆదర్శాలను పాటించి నప్పుడే మనము ఆయనకు అసలైన నివాళులు అర్పించిన వాళ్ళం అవుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జూలకంటి విజయలక్షి ్మ, బచ్చలకూర స్వరాజ్యం, మండల కమిటీ సభ్యులు చందా చంద్రయ్య దేశీ రెడ్డి స్టాలిన్ రెడ్డి, నందిగామ సైదులు, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి గడ్డం వినోద్, సరికొండ నాగరాజు, అనంత్ కోటీ

## పీ.హెచ్.డీ రీసెర్చ్ స్కాలర్ గా షేక్ రసూల్ మియా ఎంపిక.

*కోదాడ, మార్చి 23, ప్రభాతవార్త:*



పట్టణానికి చెందిన షేక్ రసూల్ మియా తమిళనాడు చెన్నై నందుగల డాక్టర్ ఎంజీఆర్ ఎడ్యుకేషనల్ అండ్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ నిర్వహించిన ప్రవేశ పరీక్ష , ఓరల్ ప్రజంటేషన్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచి 4వ ర్యాంక్ సాధించి పీ.హెచ్.డీ సీటు సాధించారు. ఇప్పటికే ఫిజికల్ ఎడ్యుకేషన్ లో 129 రాంక్ సాధించి మాస్టర్ డిగ్రీ పూర్తి చేసి, జాతీయ స్థాయి స్విమ్మర్ గా, కబడ్డీ ప్లేయర్ గా రాణించి కోదాడ పట్టణ ప్రజల మన్ననలు పొందారు. ఎంజీఆర్ యూనివర్సిటికి చెందిన డాక్టర్. ఎం.మహాలింగం, ప్రొఫెసర్!! అడిషినల్ హెడ్ పర్యవేక్షణలో "శారీరక దృఢత్వంపై మెడిసిన్ బాల్ శిక్షణ మరియు అధికతీవ్రత, విరామ శిక్షణ యొక్క వివిక్త , మిశ్రమ ప్రభావాలు". సంబంధించి పరిశోధన చేయనున్నట్లు తెలిపారు. కోగైడ్ గా హైదరాబాద్ సింబయోసిస్ యూనివర్సిటి అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కె.గోవిందస్వామి వ్యవహరిస్తారు అని, తను పీ.హెచ్.డీ చేసేందుకు ప్రోత్సహించిన కుటుంబసభ్యులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## కాంగ్రెస్ నాయకుడు మృతికి సంతాపం



*నడిగూడెం, మార్చి 23, ప్రభాతవార్త:*

గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు కాసాని నారాయణ గౌడ్ మృతి బాధాకరమని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూ రి తిరుపతమ్మ సుధీర్ అన్నారు. ఆదివారం అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన కాసాని నారాయణ గౌడ్ మృతికి సంతాపం తెలుపుతూ వారి పార్థివ దేహానికి పూలమాల లేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మృతుడి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. వారి వెంట మాజీ ఎంపీటీసీలు గుండు శ్రీను, పందిరి వెంకటరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎలక రామిరెడ్డి, కాసాని వెంకన్న, గుండు లింగరాజు, గుండు వెంకన్న, గుండు పాపయ్య, శ్రీను, శివకృష్ణ, వెంకటేష్, వెంకన్న ు ఉన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

*మునగాల మార్చి 23 ప్రభాతవార్త*

ముకుందాపురం లో రూ .5 లక్షల రూపాయలతోసి.సి. రోడ్డుకు మండల కాంగ్రెస్పార్టీ అధ్యక్షుడు కొప్పుల జైపాల్ రెడ్డి శంకుస్థాపన చేశారు. కాంగ్రెస్ హయాంలో గ్రామాల్లో సిసి రోడ్ల నిర్మాణం లు చేస్తున్నట్లు చెప్పారు. అభివృద్ధి పనులను పార్టీలకతీతంగా గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉప్పుల. జానకి రెడ్డి ,తక్కెళ్ళ పాటి సాయి ,నర్రా శ్రీపాల్ రెడ్డి, రెనబోతు సుమన్ రెడ్డి ,బోళ్ల వెంకటరెడ్డి ,ముస్కుల సైదిరెడ్డి బోళ్ల ఆదిరెడ్డి గారు. సీనియర్ నర్రా శ్రీనివాస రెడ్డి .నర్రా సుధాకర్ రెడ్డి. సరి కొండ నాగరాజు పాల్గొన్నారు.

## కోదాడ వార్త



## మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా యువత పోరాడాలి



*నడిగూడెం, మార్చి 23, ప్రభాతవార్త:*

దేశ వ్యాప్తంగా యువతీ, యువకులు మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా పోరాడాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కాసాని కిషోర్ అన్నారు. ఆదివారం మండలంలోని బృందావనపురం గ్రామంలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో భగత్ సింగ్ 94 వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న వయస్సులో దేశంకోసం ప్రాణాలు అర్పించిన వీరులు భగత్ సింగ్, రాజ్ గురు సుఖదేవ్ లని వారి ఆశయాలకు అనుగుణంగా యువత పనిచేసినప్పుడే వారికి మనం ఇచ్చే నిజమైన నివాళులు అని అన్నారు. డివైఎఫ్ఐ నడిగూడెం మండలం అధ్యక్షులు జమ్మి ఎల్లయ్య మాట్లాడుతూవిద్యార్థులు, యువత చెడు వ్యసనాలకు బానిసలు అవుతున్నారని, వాటిని అధిగమించి సేవా కార్యక్రమాలు క్రీడా రంగాల్లో ముందుండాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ గ్రామ శాఖ నాయకులు జమ్మి వేణు, నోసిన అంజి, వీరేందర్ ,త్రినేష్, రామయ్య ,మనోహర్, వేణు, వినయ్, ప్రవీణ్, నాగరాజు, కోరట్ల వినయ్, శివ రామ్, బొడ్డుసిద్దు, బాబు , శేఖర్ , భాస్కర్ తదితరులు పాల్గొన్నారు .

## లక్ష్మయ్య కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



*చిలుకూరు మార్చి 23 ప్రభాతవార్త*

చ్ఇలుకూరు మండల కేంద్రానికి చెందిన కబడ్డీ క్రీడాకారుడు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కోడారు లక్ష ్మయ్య అకాలంగా మృతి చెందడం బాధాకరమని కోదాడ శాసన సభ్యురాలు ఉత్తం పద్మావతి రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మృతుని కుమారుడు కోడారు బ్రహ్మం సాక్షి విలేఖరి ఆయన నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి లక్ష ్మయ్య చిత్రపటానికి పూలు జల్లి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గీతా వెంకటేశ్వర్లు ఎడవెల్లి పుల్లారావు ఎస్. కె సొందుమియా గంగిరెడ్డి నాగిరెడ్డి బజ్జూరు వెంకటరెడ్డి హనుమంతరావు బజ్జురి రవీందర్ రెడ్డి అలస కాని పొందూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు

## ఖాళీ పోస్టులను భర్తీ చేయాలి

*నడిగూడెం, మార్చి 23, ప్రభాతవార్త:*

వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కాసాని కిషోర్ కోరారు. ఎంతో మంది యువత ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నారని ఖాళీగా ఉన్న పోస్టులన్నింటికీ నోటిఫికేషన్ జారీ చేసి నియామకాలు చేపట్టాలన్నారు. ప్రభుత్వము బడ్జెట్లో విద్యారంగానికి సరిపడా నిధులు కేటాయించలేదన్నారు. విద్యారంగాన్ని విస్మరిస్తుందన్నారు. యువజన సంక్షేమాన్ని కూడా ప్రభుత్వము విస్మరించిందన్నారు. ఆరు గ్యారెంటీలు సక్రమంగా అమలు జరగడం లేదన్నారు.

# భగత్ సింగ్, రాజా గురు, సుఖదేవుల ఆశయాలను కొనసాగిస్తాం

*ఆత్మకూరు(ఎం) మార్చి 23 ప్రభాతవార్త:*



భారతదేశ స్వేచ్ఛ, స్వాతంత్ర కోసం బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడి ఉరి కొయ్యలను ముద్దాడిన విప్లవ వీరుడు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 94వ వర్ధంతిని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆదివారం మండలంలోని ఖప్రాయిపల్లి గ్రామంలో భగత్ సింగ్, రాజా గురు, సుఖ్ దేవ్ లా వర్ధంతి సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వేముల భిక్షం మాట్లాడుతూ బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా దోపిడీ, పీడన, అణచివేత లేని సంపూర్ణ స్వతంత్రం కోసం, దేశ విముక్తి కోసం, సమసమాజ స్థాపన కోసం పోరాటం సాగించిన వీరకిషోర భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ దేవ్ లను 1931 మార్చి 23 న బ్రిటిష్ ప్రభుత్వం ఉరి శిక్ష పేరుతో హత్య గావించిందన్ని, ఉరికొయ్యను ముద్దాడిన వీరకిషోర్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ దేవ్ లకు విప్లవ జోహార్లుని కొనియాడారు. భారతద్నేశ ఎదుర్కొంటున్న సమస్యలను మార్క్మిజాన్ని జోడించి విశ్లేషించిన మహా మేధావులను దేశం కోల్పోయిందన్నారు. భారతదేశ దాస్య విముక్తి కోసం జరిగిన పోరాటంలో తెల్లవాని గుండెను చీర్చి చెండాడిన వీర యోధులు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల యొక్క పోరాట స్ఫూర్తితో దేశ భవిష్యత్తును కాపాడుకోవడం కోసం దేశంలో ఉన్న విద్యార్థులు, యువకుల సమస్యల పరిష్కారం కొరకు రాజీలేని పోరాటాలును కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కార్యదర్శి ఎండి ముజ్జు, పి బిక్షపతి, సోమయ్య, యాదిరెడ్డి, నవీన్, సత్యనారాయణ, సీతారాములు, అంజయ్య, వెంకటయ్య, పాల్గొన్నారు.

# భువనగిరి వార్త




## వస్తా కొండూరులో ఉచిత కంటి వైద్య శిబిరం

*గుండాల, మార్చి 23 ప్రభాతవార్త*



మండలంలోని వస్తాకొండూర్ గ్రామంలో ఆర్ఎంపీ డాక్టర్ యాటరాజు ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు ఈసందర్భంగా యాటరాజు మాట్లాడుతూ గ్రామంలలోని 100 మంది నిరుపేద ప్రజలకు ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు .అనంతరం అవసరం ఉన్నవారికి కంటి అద్దాలను అందించారు. ఈకార్యక్రమంలో ఐ స్పెషలిస్ట్ డాక్టర్ సురేందర్ తదితరులు పాల్గొన్నారు

## రజకుల సంక్షేమానికి బడ్జెట్ పెంచాలి

*ఆత్మకూరు(ఎం) మార్చి 23 ప్రభాతవార్త:*



రాష్ట్రంలో సుమారుగా ఐదు లక్షల కుటుంబాలు రజక వృత్తి పై ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నారని, నేటికీ గ్రామీణ ప్రాంతాల్లో కులవృత్తి ఆధారంగా బ్రతికే కుటుంబాలు పేదరికంలో మగ్గుతున్నాయిని, ప్రభుత్వం సంక్షేమానికి మరింత బడ్జెట్ పెంచి ఈ కేటాయింపులను సవరణ చేసి రజకుల సంక్షేమానికి రూ.1000 కోట్లు కేటాయించాలని తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డెబోయిన వెంకటేష్ విజ్ఞప్తి చేశారు. మండలంలోని పల్లెర్ల గ్రామాల్లో సభ్యత్వ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డెబోయిన వెంకటేష్ మాట్లాడుతూ బడ్జెట్లో రజక వృత్తిదారులకు రూ.1000 కోట్లు కేటాయించాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గతంలో రాష్ట్ర ప్రభుత్వం రజక సంక్షేమం కోసం రూ.25000 కోట్ల బడ్జెట్ కేటాయిస్తామని హామీ ఇచ్చిందని, దాంట్లో కేవలం 183 కోట్లు మాత్రమే ఇవ్వడం జరిగిందని అందులో అత్యధికంగా విద్యుత్ బకాయిలు మాత్రమే చెల్లించారని అన్నారు. సంక్షేమ రంగాలకు, మోడ్రన్ ధోబి గాట్లు ఏర్పాట్లకు, సంక్షేమ వ్యక్తిగత రుణాల కోసం వీటన్నింటి అవసరాల కోసం 2025 26 సంవత్సర బడ్జెట్లో రజక వృత్తిదారుల సంక్షేమానికి రూ.1000 కోట్లు అవసరం ఉండగా కేవలం రూ.200 కోట్లు ప్రభుత్వం బడ్జెట్లో కేటాయింపులు చేసిందని, ఉచిత విద్యుత్ పథకానికి రూ. 150 కోట్లు సంక్షేమం, మోడ్రన్ దోబి ఘాట్ల నిర్మాణానికి కేవలం 50 కోట్లు ఏర్పాటు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ సలహాదారులు ఎలిమినేటి నగేష్, జిల్లా కమిటీ సభ్యులు ఎలిమినేటి మురళీకృష్ణ, పైళ్ల ప్రశాంత్, వెలిమె కన్నె సత్యనారాయణ, ఎలిమినేటి వెంకటేష్, పోతుగంటి ఉప్పలయ్య, వెలిమెకన్య ప్రశాంత్, ఎలిబినేటి శ్రీను, పైళ్ళ రాములు, నేటి సురేషు పోతుగంటి పవన్ తదితరులు పాల్గొన్నారు.

## దొడ్డి కొమరయ్య విగ్రహావిష్కరణకు కురుమలు తరలిరావాలి

*బీబీనగర్, మార్చి 23 ప్రభాతవార్త:*



తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య విగ్రహావిష్కరణకు కురుమలు అధిక సంఖ్యలో తరలిరావాలని విగ్రహ కమిటీ చైర్మన్ సోము రమేష్ కురుమ కోరారు. ఆదివారం మండల కేంద్రంలో విగ్రహ కమిటీ ఆధ్వర్యంలో వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏప్రిల్ 3 వ తేదీన దొడ్డి కొమురయ్య 98వ జయంతి సందర్భంగా బీబీనగర్ మండల కేంద్రంలో దొడ్డి కొమురయ్య విగ్రహావిష్కరణ కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య కురుమ , రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య కురుమ, ఎమ్మెల్సీ ఎగ్గే మల్లేష్ కురుమ , భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి తదితరులు హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు నాయకులు వివిధ సంఘాల నాయకులు కురుమలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా కోరారు.

## పంచాయతీకి కేటాయించిన స్థలాన్ని విక్రయించిన వారిపై చర్యలు తీసుకోవాలి

*బీబీనగర్, మార్చి 23 ప్రభాతవార్త:*



మండల కేంద్రంలోని విజిపి వెంచర్ లో గ్రామ పంచాయతీకి చెందిన నాలుగు ఎకరాల స్థలాన్ని విక్రయించినవారిపై, వారికి సహకరించిన గ్రామపంచాయతీ కార్యదర్శి పై చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విజిపి వెంచర్ ను సిపిఎం పోరుబాట కార్యక్రమంలో భాగంగా ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ 2000 సంవత్సరంలో డిటిసిపి అప్రూవల్ లేఅవుట్ ద్వారా సర్వే నెంబర్ 402, 403 లతోపాటు 395, 396 లలో కొంత భాగం మొత్తం సుమారు 40 ఎకరాలతో వెంచర్ చేసిన సందర్భంగా డిటిసిపి నామ్స్ ప్రకారం గ్రామపంచాయతీకి 10!! స్థలాన్ని కేటాయించారని అన్నారు. ఈ మధ్యకాలంలో కేటాయించిన ఆ నాలుగు ఎకరాల స్థలాన్ని ప్లాట్లుగా చేసి విక్రయించారని తెలిపారు. స్థలాన్ని విక్రయించిన వారి పైన, అందుకు సహకరించిన గ్రామపంచాయతీ కార్యదర్శి పైన, పై అధికారుల పైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. ప్లాట్లలో ఇండ్లు నిర్మాణం అయినట్టుగా గ్రామపంచాయతీ కార్యదర్శి ఇంటి నెంబర్లను కేటాయిస్తూ ఆన్లైన్లో కూడా నమోదు చేశారని అన్నారు. ఇదే విజిపి వెంచర్ పక్కన 2004లో సిపిఎం చేసిన పోరాటం ఫలితంగా ఏర్పడ్డ ఇందిరమ్మ కాలనీలో సొంత ఇండ్లను నిర్మించుకున్నవారి దగ్గర ఇంటి ఆస్తి పన్నును సిబ్బంది వసూలు చేసి ఇంటి నెంబర్లను కేటాయించారు. గ్రామపంచాయతీ కార్యదర్శి మాత్రం ఇట్టి వివరాలను ఆన్లైన్లో నమోదు చేయకుండా కేవలం రివిజన్ రికార్డులో (ఆఫ్ లైన్) మాత్రమే నమోదు చేస్తున్న పరిస్థితి ఉందన్నారు. ఇండ్లు లేని ఖాళీ స్థలాలకు ఇంటి నెంబర్లు కేటాయించి ఆన్లైన్లో నమోదు చేసిన గ్రామపంచాయతీ అధికారులు, వాస్తవంగా నిర్మాణమై ఉన్న ఇండ్ల వివరాలను ఎందుకు ఆన్లైన్లో నమోదు చేస్తలేరో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఇష్టానుసారంగా విధులు నిర్వహిస్తున్న గ్రామపంచాయతీ కార్యదర్శి పైన, ప్రస్తుతం ఉన్న మండల పంచాయతీ అధికారి పైన, వీరికి సహకరించిన పై అధికారుల పైన చర్యలు తీసుకోని, బీబీనగర్ లో వివిధ కాలనీలలో సొంత ఇల్లు నిర్మాణం చేసుకొని ఆస్తి పన్ను చెల్లిస్తున్న వారి వివరాలను వెంటనే ఆన్లైన్లో నమోదు చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే సిపిఎం చేసే పోరాటాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్ నాయకులు దండెబోయిన శ్రీశైలం, మేగోటి బిక్షపతి, రాంబాబు, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## విగ్రహావిష్కరణకు బండారు దత్తాత్రేయకు ఆహ్వానించిన నాయకులు

*బీబీనగర్, మార్చి 23 ప్రభాతవార్త:*

తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య 98 వ జయంతి సందర్భంగా ఏప్రిల్ 3 వ తేదీన బీబీనగర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన దొడ్డి కొమురయ్య విగ్రహవిష్కరణ కార్యక్రమానికి రావాలని కోరుతూ హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయను మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో దొడ్డి కొమురయ్య విగ్రహ కమిటీ చైర్మన్ సోము రమేష్ కురుమ, ముఖ్య సలహాదారులు జాన సత్యనారాయణ కురుమ, మండల కురుమ సంఘం అధ్యక్షుడు సోమ ముత్యాలు, ఉపాధ్యక్షుడు మంగ అశోక్ కుమార్ , ప్రధాన కార్యదర్శి గుదే శ్రీశైలం కురుమ, భువనగిరి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చీర ఐలయ్య కురుమ, అఖిలభారత జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గుండెబోయిన అయోధ్య యాదవ్, ఎర్రం సత్యనారాయణ పాల్గొన్నారు.



## బత్తిని రాజు గౌడ్ కి గౌరవ డాక్టరేట్ ప్రదానం

*గుండాల ,మార్చి 23 ప్రభాతవార్త*

సామజిక సేవకుడు బత్తిని రాజు గౌడ్ సేవలను అంతర్జాతీయ పీస్ విశ్వవిద్యాలయం గుర్తించి పాండిచ్చేరి తమిళనాడు పట్టణంలో ఆదివారం డాక్టరేట్ పట్టాను అందజేసింది. విశ్వవిద్యాలయ ఇంచార్జి ప్రతినిధులు, ప్రొఫెసర్ డా. ఎస్ చల్లాద్రి, వైస్ ఛాన్స్ లర్ డా. ఏ ప్రబోధ్ రాజేంద్రన్, చీఫ్ డైరెక్టర్ సౌత్ ఇండియా డా. డిలక్షీ ్మ కాంతం ,ఎస్ హెచ్ ఆర్ డి ఓ సి చైర్మన్ డా. వల్లపొడి వెంకటరత్నం డైరెక్టర్ లు రాజు గౌడ్ కి డాక్టర్ పట్టాను అందజేశారు. బత్తిని రాజు గౌడ్ చేపడుతున్న పేదలకు సాయం , విద్యార్థులకు చేయూత , వృద్దులకు ఆసరా తదితర పనులను పరిశీలించి గౌరవ డాక్టరేట్ అందించాలని ఎంపిక చేశారు. సమాజ అభివృద్ధికి సహకరించిన రాజు గౌడ్ పనితీరు అభినందనీయమని అతిథులు అభినందించారు. ఈ సందర్భంగా డా. రాజు గౌడ్ మాట్లాడుతూ అవార్డులు ఆభరణం కాదని ,మరింత బాధ్యతను పెంచుతాయన్నారు. ఈ అవార్డు అందించినందుకు విశ్వవిద్యాలయ ప్రతినిధులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తోటివారికి సాయమందించడమే తన లక్ష ్యమన్నారు. మానవ సేవయే మాధవ సేవన ని అన్నారు.



# బ్రిటిష్ సామ్రాజ్యవాదులను గడగడలాడించిన యోధుడు భగత్‌సింగ్

...ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు

**మునుగోడు,23మార్చి,ప్రభాతవార్త:** భారతదేశ స్వాతంత్ర్యం కోసం బ్రిటిష్ సామ్రాజ్యవాదులను గడగడలాడించిన యోధుడు భగత్‌సింగ్ అని ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపారి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. భగత్ సింగ్ 94వ వర్థంతి సందర్భంగా మునుగోడు మండల కేంద్రంలో ఆదివారం భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రిటిష్‌వారిని దేశంనుండి తరిమికొట్టేందుకు తన ప్రాణాలను బలిదానం చేసిన యోధుడు సర్దార్ భగత్‌సింగ్ అని కొనియాడారు. యువత సంక్షేమ, ఉపాధికోసం కేంద్రప్రభుత్వం సమగ్ర యువజన విధానాన్ని రూపొందించాలని ఆయన డిమాండ్ చేశారు. ఉద్యోగ పోస్టులు భర్తీ, నిరుద్యోగ బృతి ఇవ్వాలన్నారు. మునుగోడు నియోజకవర్గంలో నెలకొల్పుతున్న రసాయన పరిశ్రమల అనుమతులకు వ్యతిరేకంగా యువత పోరాడాలని పిలుపునిచ్చారు. ఫార్మా పరిశ్రమకు వ్యతిరేకంగా ప్రజలను, యువతను చైతన్యం చేసి రానున్న రోజుల్లో ఉధ్యమాన్ని నిర్వహించేందుకు ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో కార్యాచరణ రూపొందిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మండల అధ్యక్ష కార్యదర్శులు ఉప్పరబోయిన సతీష్, బండారు శంకర్, మండల కార్యదర్శి చాపల శ్రీను, దుబ్బ వెంకన్న, తిరందా శ్రీనివాస్, జిల్లా కమిటి సభ్యులు పుల్కరం ఆంజనేయులు, గోస్కొండ మల్లేష్, చాపల విప్లవకుమార్, బొలుగూరి వంశి, పగిళ్ల బాబు, జి.రాము, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.



# మునుగోడు వార్త

# ఇఫ్తార్ విందు

....రాజగోపాల్‌రెడ్డికి మంత్రి పదవి రావాలని ప్రత్యేక ప్రార్థనలు

**చండూరు,23మార్చి,ప్రభాతవార్త:** చండూరు జమే మజీద్‌లో యూత్ కాంగ్రెస్ నాయకులు ఖలీల్ ఆధ్వర్యంలో పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ఆదివారం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. అంతకు ముందుగా నిర్వహించిన ప్రార్థనలో భాగంగా ఎమ్మెల్యే కోమటిరెడ్డికి మంత్రి పదవిరావాలని కోరుకుంటూ చండూరు పట్టణ ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు, దువా చేశారు. ఈ సందర్భంగా ఖలీల్ మాట్లాడుతూ ఎమ్మెల్యేకు మంత్రి పదవి వస్తే వెనుకబడిన మునుగోడు నియోజకవర్గం రూపు రేఖలు మారుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా చండూరు మాజీ సర్పంచ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కోడి గిరిబాబు, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మేకల ప్రమోద్‌రెడ్డి, చండూరు కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు అనంత చంద్రశేఖర్, ట్రస్మా జిల్లా అధ్యక్షులు కోడి శ్రీనివాసులుతోపాటు మాజీ వైస్ చైర్మన్ దోటి సుజాతవెంకన్నయాదవ్, మాజీ సర్పంచ్‌లు నల్లగంటి మల్లేష్, కలిమికొండ పారిజాత జనార్ధన్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అబ్బానబోయిన రాముయాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి జాల మణికంఠ, మాస కృష్ణ, బెల్లంకొండ శేఖర్, కల్లెట్ల మారయ్య, ఇరిగి వెంకటేశం, ఏకల ఆంజనేయులు, సోమ లింగస్వామి, ప్రవీణ్, వాసు, విజయ్, ముస్లిం మత పెద్దలు మొలిసాబ్ ముజహిద్, ఖమర్, సాదక్, అహ్మద్, జావీద్, ఎజస్, గౌస్, ముజ్జు, లతీఫ్, జావీద్, రహీంబాబా, నిరంజన్, అలీ, సమీర్, వహీద్, సజ్జు, నాసర్, బషీర్, ఫెరోజ్ గౌస్, అఖిల్, అజిమ్, అలిం, ఆదిల్, హాశం, జాఫర్, జావీద్, యువత , తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# నాగరి ప్రీతంకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన..కురుపాటి గణేష్

*చండూరు,23మార్చి,ప్రభాతవార్త:*



ఎస్సీ సెల్ తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్ నాగరి ప్రీతం పుట్టినరోజు సందర్భంగా ఆదివారం కాంగ్రెస్‌పార్టీ ఎస్సీ డిపార్ట్‌మెంట్ జిల్లా వైస్ చైర్మన్ కురుపాటి గణేష్ ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించి పుష్పగుచ్ఛం అందించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరిగి శంకర్, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడు ఇరిగి మల్లేష్, వర్కాల యాదయ్య, ఇరిగి ప్రశాంత్, ఇరిగి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# చండూరులో జిల్లా టైక్వాండో పోటీలు

*చండూరు,23మార్చి,ప్రభాతవార్త:*



ఉమ్మడి నల్లగొండ జిల్లా టైక్వాండో పోటీలు చండూరు పట్టణంలోగల మార్కెట్ యార్డులో ఆదివారం నిర్వహించారు. ఈ పోటీలలో పాల్గొన్న విద్యార్థినీ , విద్యార్థులు మెడల్స్ సాధించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ , ట్రస్మా జిల్లా అధ్యక్షులు డా. కోడి శ్రీనివాసులు హాజరై మాట్లాడుతూ టైక్వాండో నేర్చుకోవడంవల్ల శారీరక , మానసిక ఆరోగ్యానికి దోహదపడుతుందని, ఎంతో ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. ప్రతి ఒక్కరూ టైక్వాండో నేర్చుకోవాలని సూచించారు. మెడల్స్ సాధించిన విద్యార్థులను అభినందించి , జాతీయ స్థాయిలో కూడా మెడల్స్ సాధించి చండూరుకు మంచి పేరు తేవాలని కోరారు. చండూరు డివిజన్ టైక్వాండో అధ్యక్షులు నాగిళ్ల నరసింహ క్రీడాకారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా అధ్యక్షులు నాగిళ్ల రమేష్, సెక్రటరీ చింత అనిల్, అంబేద్కర్, శ్రీకాంత్, సైదులు, రవి, తదితరులు పాల్గొన్నారు.

# రైతు సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలం

*చింతపల్లి,23మార్చి,ప్రభాతవార్త:*




రైతు సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ విమర్శించారు. ఆదివారం మండల కేంద్రంలోని సాయి సుమంగళి గార్డెన్స్‌లో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం నల్లగొండ జిల్లా 15వ మహాసభ నిర్వహించారు. ఈ సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ భూమికోసం, భుక్తి కోసం రైతుల సమస్యల పరిష్కారం కోసం సమరశీల పోరాటాలు నడిపిన చరిత్ర తెలంగాణ రాష్ట్ర రైతు సంఘానిదన్నారు. దేశ వ్యాప్తంగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఉధ్యమాలు చేపడుతూ, రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని పోరాడు తుందన్నారు. దేశంలో వ్యవసాయరంగ సమస్యల పరిష్కారం కోసం స్వామినాథ్ కమీషన్ సూచనలు అమలు చేయకుండా కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. రైతులు అప్పులపాలై ఆత్మహత్యలకు పాల్పడుతున్నా ప్రభుత్వానికి పట్టింపులేదన్నారు. వ్యవసాయ రంగాన్ని పెట్టుబడిదారులకు తాకట్టు పెడుతూ కంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నల్ల చట్టాలు రైతు సంఘాల సుదీర్ఘ పోరాటాల ఫలితంగా తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు 2024 పార్లమెంట్ ఎన్నికలముందు ప్రధాని నరేంద్రమోడీ ప్రకటించారన్నారని, కానీ ఆచరణలో అమలు కాకపోగా, సంస్కరణల పేరుతో రైతాంగాన్ని నిండా ముంచేందుకు చర్యలకు పాల్పడు తుందన్నారు. ఈ కార్య క్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లా నరసింహారెడ్డి, మునుగోడు మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని విద్యాసాగర్‌రావు, రైతు సంఘం జిల్లా వర్కింగ్ అధ్యక్షులు బంటు వెంకటేశ్వర్లు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎండి మోహినుద్దీన్, జిల్లా కార్యదర్శి గిరిజ రామచంద్రయ్య, సుదర్శన్‌రెడ్డి, పోలె వెంకటయ్య, ఉజ్జిని అంజల్‌రావ్, పాల్గొన్నారు.

# ఘనంగా భగత్‌సింగ్ వర్ధంతి

*చింతపల్లి,23మార్చి,ప్రభాతవార్త:*



గ్రామీణ ప్రాంతాల యువత భగత్‌సింగ్‌ను ఆదర్శంగా తీసుకోవాలని సిపిఎం జిల్లా కమిటి సభ్యులు కంబాలపల్లి ఆనంద్ పిలుపునిచ్చారు. భగత్‌సింగ్ 94వ వర్ధంతి సందర్భంగా ఆదివారం మండల పరిధిలోని మాల్ వెంకటేశ్వర నగర్‌లో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆనంద్ మాట్లాడుతూ భగత్‌సింగ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని , ఆయన అడుగుజాడల్లో నేటి యువత నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఉడుకుంట్ల రాములు, గణేష్, కృష్ణయ్య, శ్రీను, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

# భగత్‌సింగ్ స్ఫూర్తితో యువత పయనించాలి

**కొండమల్లేపల్లి,23మార్చి,ప్రభాతవార్త:** భగత్‌సింగ్ స్ఫూర్తితో విద్యార్థులు, యువత ఉధ్యమాలు , పోరాటాల్లోకి రావాలని ఎస్ఎఫ్ఐ తెలంగాణ టెక్నికల్ రాష్ట్ర కన్వీనర్ రామావత్ లక్ష్మణ్ నాయక్ పిలుపునిచ్చారు. స్థానిక ఎస్ఎఫ్ఐ గర్ల్స్ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి 94వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత దేశం గొప్ప మేధావిని కోల్పోయిందన్నారు. విద్యార్థులకు విద్య, ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వాటిని విస్మరించాయన్నారు. విద్యార్థి సమస్యల పరిష్కారం కోసం ఎస్ఎఫ్ఐ అనేక పోరాటాలు నిర్వహించిందని అన్నారు. భగత్‌సింగ్‌లాంటి విప్లవవీరుల త్యాగాలను గుర్తు పెట్టుకొని యువత ముందుకు సాగాలని, వ్యవస్థ మార్పుకోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల గర్ల్స్ కన్వీనర్ పూజ, రామావత్ నందిని, మంజుల, హారిక, రూప, శ్రీజ, పాల్గొన్నారు.




# ఘనంగా మాజీ ఎంపిపి భర్త హరికృష్ణ జన్మదిన వేడుకలు

*మర్రిగూడ,23మార్చి,ప్రభాతవార్త:*



మర్రిగూడ మాజి ఎంపిపి గండికోట రాజమణి భర్త , కాంగ్రెస్ సీనియర్ నాయకులు హరికృష్ణ జన్మదిన వేడుకలను ఆదివారం అభిమానుల మధ్య ఘనంగా నిర్వహించారు. మాజీ ఎంపిపి సొంత గ్రామం తమ్మడపల్లిలోని వారి స్వగృహంలో జన్మదిన వేడుకలు నిర్వహించారు. పార్టీలకు అతీతంగా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని కేక్ కట్ చేశారు. దంపతు లను గజమాలతో సత్కరించి, శాలువాలతో సన్మానించారు. ఈ కార్య క్రమంలో కాంగ్రెస్, టిఆర్ఎస్ నాయకులు, అభిమానులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ ను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలి

*చిట్యాల, మార్చి 23, ప్రభాతవార్త*

దేశ స్వాతంత్ర్యం కోసం ఉరితాళ్ళను ముద్దాడిన విప్లవ వీరుడు కా, భగత్ సింగ్ అని సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి అన్నారు. ఆదివారం సిపిఎం, డివైయఫ్ఐ, యస్ యఫ్ ఐ ల ఆధ్వర్యంలో భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించి, సెంటర్ లో బహిరంగ సభ నిర్వహించారు. బ్రిటీష్ సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా చిన్న వయసులోనే దేశ వ్యాప్తంగా పోరాట స్ఫూర్తిని రగిలించిన భగత్ సింగ్, రామ్ గురూ, సుఖ్ దేవ్ ల ధైర్య సాహసాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. డివైయఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ మాట్లా డుతూ విద్యార్థినీ విద్యార్థులు, యువతీ యువకులు చెడు వ్యసనాలకు బానిసలు అవుతుంటే, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించ వలసిన పాలక ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. జిట్ట నగేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ




సభ్యులు అవిశెట్టి శంకరయ్య, మండల పార్టీ నాయకులు అరూరి శ్రీను, ఐతరాజు నర్సింహా, బొబ్బిలి సుధాకర్ రెడ్డి, లడే రాములు, నెలికంటి నర్సింహా, కల్లూరి కుమారస్వామి, మెట్టు నర్సింహా, గుడిసె లక్ష్మీనారాయణ, పంది నరేష్, మెట్టు పరమేష్, వడ్డగాని మహేష్, పాలమాకుల అర్జున్, జిట్ట రమేష్, కిరణ్, సాయి తదితరులు ఉన్నారు.

## దేశ భవిష్యత్తు తీర్చిదిద్దడంలో యువత పాత్ర ప్రధానమైనది

*చిట్యాల, మార్చి 23, ప్రభాతవార్త*



యువతరంలో ప్రగతిశీల అభ్యుదయ భావాలను దేశభక్తి లౌకిక ప్రజా స్వామిక ఆలోచనలను, నైతిక విలువలను మానవత్వాన్ని పాదుకొలపడానికి అఖిలభారత విద్యార్థి యువజన సమాఖ్య ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ సంఘాలు కృషి సల్పుతుంది అని ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్కె షరీఫ్ అన్నారు. ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో సర్దార్ భగత్ సింగ్, రాజ్ గురు సుఖదేవ్ ల 94వ వర్ధంతి కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజయ్యారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి జిల్లా సత్యం, బుస్సు అంజయ్య, దుబ్బ విగ్నేష్, ఎస్కె ఎస్.కె అన్వర్ తదితరులు ఉన్నారు.

## సీసీ రోడ్లు శంకుస్థాపన చేసిన మార్కెట్ ఛైర్మన్ గుత్త మంజుల మాధవరెడ్డి

*నకిరేకల్ ప్రభాత వార్త మార్చి 23*



నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ప్రత్యేక చొరవతో మండలంలోని వల్లభాపురం,పాలేం గ్రామాల్లో విఖినిబిళీ నిధుల నుండి మంజూరైన సి సి రోడ్లకు శంకుస్థాపన చేసిన నకిరేకల్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ గుత్తా మంజుల మాదవ రెడ్డి ,వైస్ ఛైర్మన్ దూలం సోములు ,పార్టీ మండల అధ్యక్షుడు నకిరేకంటి ఏసుపాదం ,తీబిళిఫౌండేషన్ ఛైర్మన్ కాంగ్రెస్ పార్టి నేత బచ్చుపల్లి గంగాధర్ రావు ,పార్టీ సీనియర్ నాయకులు గాధగోని కొండయ్య ,నకిరేకంటి నరేందర్ ,సామ రవీందర్ రెడ్డి,షేక్ నహీంమల్లారెడ్డి మరియు అయా గ్రామాలతాజ మాజీ ప్రజాప్రతినిధులు,పాల్గొన్నారు.

## టీజీపీఎస్సీ గ్రూప్1కు ఎంపికైన రామడుగు గ్రామవాసి

*హాలియా, ప్రభాత వార్త, మార్చి 23:*



అనుముల మండలం రామ డుగు గ్రామానికి చెందిన బుసిరెడ్డి రవీందర్ రెడ్డి గీత దంపతుల కుమారుడు బుసిరెడ్డి శాంతన్ కుమార్ రెడ్డి గ్రూప్ 1కు 506.5 ఎంపి కయ్యారు. ఈ సందర్భంగా సీఐ ఆర్కపల్లి ఆంజనేయులు శాలువాతో సత్కరించి అభినందించారు. రవీందర్ రెడ్డి ప్రస్తుతం ఏసీపీ సైబర్ క్రైమ్ బ్రాంచ్ సైబరాబాద్ విధులు నిర్వహిస్తున్నారు. శాంతన్ కుమార్ రెడ్డి గ్రూప్1 కు ఎంపిక కావడం పట్ల గ్రామ ప్రజలు, బంధువులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## దోసపాటి వెంకట్ నారాయణకు నివాళులు

బి ఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సిలువేరు ప్రభాకర్



**నకిరేకల్ ప్రభావత వార్త మార్చి 23** నకిరేకల్ మండలంచందుపట్ల గ్రామానికి చెందిన మాజీ మార్కెట్ డైరెక్టర్ సీనియర్ నాయకుడు దోసపాటి వెంకట నారాయణ అనారోగ్యంతో మరణించగా కుటుంబ సభ్యులను పరామర్శించి ఆయన మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన గ్రామ మాజీ ఎంపీటీసీ ఇమ్మడపాక లక్ష్మీ వెంకన్న. ఈ కార్యక్రమంలో సీనియర్ మాజీ ఎంపీటీసీ గోనె నరసింహరావు, కార్మిక విభాగం రాష్ట్ర నాయకులు సిలువేరు ప్రభాకర్, టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు వనం చంద్రరావు, డీలర్ వెంకన్న, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు మాచర్ల సుదర్శన్, చింతామల్ల శ్రీను, రాపోలు ఉపేందర్, జిల్లా నాగయ్య, జిల్లా ప్రభాకర్, జిల్లా శ్రీను, జిల్లా కరుణాకర్, జిల్లా దయాకర్, రాములు, వెంకటయ్య తదితరులు పూలు వేసి నివాళులర్పించారు

## గొప్ప మనస్సు చాటుకున్న లిటిల్ సోల్జర్స్ టీం నకిరేకల్

*ప్రభాతవార్త మార్చి 23 నల్గొండ*



వెంకటరమణ కాలనీకి చెందిన గుత్తేటి నరేష్,రజిత వారి పాప శ్రీనైనిక (17 నెలలు) ఫైఫర్ సిండ్రోమ్ తో వోకల్ కార్డ్స్ అనేవి పనిచేయకపోవడం వలన శ్వాస తీసుకోవడంలో చాలా ఇబ్బంది పడుతుంది. త్రోట్ సర్జరీకి డబ్బులు లేక ఇబ్బంది పడుతున్నారని తెలుసుకొని ఆదివారం నకిరేకల్ కి చెందిన లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ వారు వారి ఇంటికి వెళ్లి 18,200 అందించి గొప్ప మనస్సు చాటుకున్నారు. లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ మేము 285 మంది ఒక వాట్సాప్ గ్రూప్ గా ఏర్పడి అందరం ప్రతి నెల 200 రూ జమ చేస్తూ వచ్చిన డబ్బులతో ఇలా ఆపదలో ఉన్నవారికి సహాయం చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మదేవర నరేష్, గుండు విక్రమ్, అనిల్, నాని, సైదులు, లింగయ్య పాల్గొన్నారు. సహాయం అందించిన లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ కు ఆ కుటుంబం ధన్యవాదాలు తెలిపింది.

## వినోద్ కుమార్ శుక్ల ఎంపికపై హర్షం

**చిట్యాల, మార్చ్ 23, ప్రభాతవార్త** దేశంలోనే అత్యున్నత సాహితీ గౌరవంగా భావించే జ్ఞాన పీఠ పురస్కారం 2024 సంవత్సరం లోని 59వ జ్ఞాన పీఠ పురస్కారం కొరకు సుప్రసిద్ధ హిందీ సాహితీవేత్త చత్తీస్ గడ్ రాష్టానికి చెందిన వినోద్ కుమార్ శుక్లాను ఎంపిక చేయడం పై చిట్యాల మున్సిపాలిటీకి చెందిన శిక్కుమత ఏకైక తొలి తెలుగు భాష సాహితి వేత్త సర్దార్ బహదూర్ సింగ్ హర్షం వ్యక్తంచేశారు.




## రంజాన్ పవిత్ర మాసం ఇఫ్తార్ విందు ఇచ్చిన గాజుల సుకన్య శ్రీనివాస్

*నకిరేకల్ ప్రభాత వార్త మార్చి 23*



పవిత్ర రంజాన్ మాస శుభ సందర్భంగా నకిరేకల్ మున్సిపాలిటీ నాలుగవ వార్డులో ఉన్న మసీదులో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇచ్చి గాజుల సుకన్య శ్రీనివాస్.. తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు నకిరేకల్ మున్సిపల్ నాలుగో వార్డ్ కౌన్సిలర్ ఇఫ్తార్ విందులో పాల్గొని ముస్లిం మత పెద్దలకు, సోదరులకు రంజాన్ మాస శుభాకాంక్షలు తెలియజేసి మత పెద్దల ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది. ఇట్టి ఇస్తారు విందు కార్యక్రమంలో నకిరేకల్ మున్సిపల్ ఛైర్ పర్సన్ చెవ్గోని రజిత శ్రీనివాస్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లింగాల వెంకన్న , నకిరేకల్ మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మైనార్టీ నాయకులు మతిన్ పాల్గొనడం జరిగింది.

## భగత్ సింగ్ ఆశయాలను కొనసాగిస్తాం!!

సీపీఎం మండల సహాయ కార్యదర్శి కత్తుల లింగస్వామి

**చిట్యాల రూరల్, మార్చ్ 23, ప్రభాతవార్త :** దేశస్వాతంత్ర్య సంగ్రామంలో ఆంగ్లేయులతో విప్లవాత్మకంగా పోరాడి చిన్న వయసులోనే అసువులు బాసిన షాహిద్ భగత్ సింగ్ ఆశయాలను కొనసాగిస్తామని, ఆయన పోరాట స్ఫూర్తిని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని సీపీఎం చిట్యాల మండల సహాయ కార్యదర్శి కత్తుల లింగస్వామి పేర్కొన్నారు. చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో సీపీఎం పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో విప్లవకారుడు షాహిద్ భగత్ సింగ్ 94వ వర్ధంతిని గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి మాట్లాడారు. నేటి యువత మద్యం, మాదక ద్రవ్యాలకు, చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా భగత్ సింగ్ చూపిన మార్గంలో యువతంతా పయనించి ఆయన ఆశయాల సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. దేశ స్వాతంత్ర్యం కోసం 23 సంవత్సరాలకే



ప్రాణత్యాగం చేసి ఇంక్విలాబ్ జిందాబాద్ నినాదాన్ని ఈ ప్రపంచానికి పరిచయం చేశారని అన్నారు. నేటి విద్యార్థి, యువత భారత జాతీయ ఉద్యమ వీరుల పోరాట స్ఫూర్తితో ఉద్యమించి సమానత్వ సమాజాన్ని నిర్మించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం గ్రామశాఖ కార్యదర్శి కత్తుల యాదయ్య నాయకులు పిన్నింటి నారాయణరెడ్డి గ్రామస్తులు దుబ్బ కుమారస్వామి, గోపగోని నరసింహ, గోపగోని రామదాసు, అనుముల నాగభూషణం, కత్తుల వినయ్, రెడపాక హరిచంద్ర ప్రసాద్, బుస్సు అశోక్, పంతంగి వెంకటేశం, పోల్ రెడ్డి మహేందర్ రెడ్డి, నమ్ముల బుచ్చయ్య, బొడిగె అంజయ్య, రెడపాక చంద్రయ్య, రత్నం శంకరయ్య, ఎల్లంకి సత్యనారాయణ, నల్లకంటి శ్రీరాములు, బొడిగె యాదయ్య, మండలోజు శ్రీనివాస్, బొడిగె సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# ర్యాష్ డ్రైవింగ్...

# దేవరకొండలో బైకులపై డేంజర్ గా వెళ్తున్న మైనర్లు



**దేవరకొండ, మార్చి 23, ప్రభాతవార్త:** దేవరకొండలో రోడ్లపై మైనర్లు హద్దు మీరుతున్నారు. బైకులపై స్పీడ్ గా వెళ్తున్నారు. యాక్సిడెంట్లు చేస్తుండగా వారితోపాటు పలువురు మృత్యువాత పడుతున్నారు. ఈ ప్రమాదాలలో మైనర్ డ్రైవింగ్ కేసులు నమోదవుతున్నాయా , మైనర్ల డ్రైవింగ్ కట్టడికి పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటున్నారా అనే అనుమానాలపై పలువురు చర్చించుకుంటున్నారు. ప్రతి సంవత్సరం ఎన్నో ప్రమాదాలు జరుగుతున్నాయని, మైనర్లు తమ ప్రాణాలను లెక్క చేయకపోవడం బాధాకరమని ప్రజల ఆరోపిస్తున్నారు. పరీక్షల సమయంలో, వేసవి సెలవులలో విచ్చలవిడిగా అత్యుత్సాహంతో ప్రమాదకరంగా డ్రైవింగ్ చేస్తూ డ్రైవింగ్ పై అవగాహన లేకపోవడం, వారి ప్రాణాలను లెక్క చేయకపోవడం తీరా తల్లిదండ్రుల కడుపుకోత మిగులుతుంది. తమ ఇంట్లో తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వకపోతే వారితో గొడవ పడుతూ, తల్లిదండ్రులు ఇంట్లో లేని సమయంలో దొంగ చాటుగా వాహనాలను రోడ్డుపైకి తీసుకువస్తూ ఎన్నో ప్రమాదాలను సృష్టిస్తున్నారు. నిరక్ష రాసులైన తల్లిదండ్రులు పిల్లలకు డ్రైవింగ్ పై సరైన అవగాహన ఇవ్వకపోవడం తో పాటు వారు బైకు నడిపితే సరే సంతోషిస్తున్నారు కానీ ఆలో చించడం లేదు. ప్రధానంగా ఈ మైనర్ల డ్రైవింగ్ లో పేరెంట్స్ బాధ్యతారాహితంగా వ్యవ హరిస్తున్నారు. చిన్న వయసులో పిల్లలకు డ్రైవింగ్ నేర్పించడం తల్లిదండ్రులు ఫ్యాషన్ గా ఫీల్ అవుతున్నారు. 12 ఏళ్ల నుంచే స్కూటీ, బైక్ డ్రైవింగ్ నేర్పిస్తున్నారు. పేరెంట్స్ చాలా మంది చిన్న చిన్న అవసరాలకు మైనర్లకు బైకులు ఇచ్చి రోడ్లపైకి పంపడంతో వారు ప్రమాదంలో పడడమే కాకుండా ఇతరులను కూడా ప్రమాదాలకు గురి చేయడం బాధాకరమైన విషయం అని చెప్పవచ్చు. శుక్రవారం పట్టణంలో ఓ ప్రమాదం మరువక ముందే,శనివారం పెంచికల్ పహాడ్ దగ్గర ఓ విద్యార్థి పదవ తరగతి పరీక్ష రాసి తిరిగి దేవరకొండ పట్టణానికి అజాగ్రత్తతో అతివేగంగా వస్తు ఎదురుగా వచ్చిన కారును ఢీకొట్టడంతో ఎడమ కాలు విరిగింది. ఇలాగే ఎంతో మంది విద్యార్థులు ప్రమాదాల బారిన పడి పరీక్షలు రాయకుండా తమ భవిష్యత్తును చేతులారా నాశనం చేసుకుంటున్నారు. మైనర్లు ఇష్టారీతిన రోడ్లపై స్పీడ్ గా వెళ్తూ యాక్సిడెంట్ల భారిన పడడమే కాకుండా ఇతరులను కూడా గాయపరుస్తున్నారు. మొదటగా పేరెంట్స్ లో మార్పు వచ్చిన తర్వాతనే ఇలాంటి సంఘ టనలను నివారించవచ్చు అని పలువురు చర్చించు కుంటున్నారు. అలాగే పోలీసులు కూడా మైనర్ల డ్రైవింగ్ ను కట్టడి చేసేందుకు పకడ్బందీగా తనిఖీలు నిర్వహించి, బైకులు ఇచ్చిన ఓనర్లపై కఠిన చర్యలు తప్పక తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## నిరుపేద కుటుంబానికి చేయూత చేయూత

**డిండి, మార్చి 23, ప్రభాతవార్త** బొగ్గులదొన యువత చేయూత అనే నినాదంతో బొగ్గులదొన గ్రామంలో ఎవరు మరణించిన కుల మత బేధం లేకుండా ప్రతి ఒక్కరికి ఎదో ఒక విధంగా సహకరించాలన్న దృఢ సంకల్పంతో ఈ గ్రూప్ ఏర్పడిన విషయం విదితమే. అందులో భాగంగా వరికుప్పల బాలంజ మరణించటం తో అతనికి నివాళ్లు అర్పించి రూ.పదివేల ఆర్థిక సహాయం వారి కుటుంబ సభ్యులకి అందించారు. ఈ కార్యక్రమంలో గ్రూప్ సభ్యులు నారోజు వెంకటేశ్వర్లు, తండు చంద్రయ్య, ముచ్చర్ల శ్రీను, గుంజ సైదులు, కుందేళ్ళ సైదులు, కుందేళ్ళ సురేష్, నారోజు పవన్, తండు హరితేజ, ఇరుగదిండ్ల నీలేష్, ఇరుగదిండ్ల శకలేష్, వంగ అర్జున్,వరికుప్పల రవి, వరికుప్పల లింగమయ్య, వరికుప్పల శంకర్, జనగం ఆంజనేయులు, భూతం కుమార్, కట్ట హరీష్, గుంజ వెంకటయ్య, కట్ట రవి, సికిలంబట్ల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.




## యర్కల విజ్వల్ గౌడ్ ను ఆశీర్వదించిన దైవ రవీందర్



**కట్టంగూర్,మార్చి 23, ప్రభాతవార్త** కట్టంగూరు మండల కేంద్రానికి చెందిన జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు, గౌడ యువజన సంఘాల నాయకుడు ఎరుకల లక్ష్మీనారాయణ గౌడ్ శరణ్య దంపతుల కుమారుడు ఎరుకల విజ్వల్ గౌడ్ మొదటి పుట్టినరోజు వేడుకలకు టీపీసీసీ నాయకులు దైద రవీందర్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా చిన్నారి బాలుడిని ఆశీర్వదించారు. ఆశీర్వదించిన వారిలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గార్లపాటి రవీందర్ రెడ్డి, కట్టంగూరు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెరుకు యాదగిరి, కట్టంగూరు గౌడ సంఘ అధ్యక్షులు కొంపెల్లి యాదయ్య గౌడ్, సీనియర్ యూత్ కాంగ్రెస్ నాయకులు రెడ్డిపల్లి వీరస్వామి, కట్టంగూరు మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి ఆనంద్, అయితగోని మల్లిఖార్జున్ గౌడ్, రమణ, సతీష్, రమేష్. వంటేపాక నక్షత్, నాగరాజు, రాజశేఖర్ గౌడ్, మహేష్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు రారండోయ్

**చిట్యాల రూరల్, మార్చి 23, ప్రభాతవార్త : ప్రశస్తి కలిగిన శైవక్షేత్రాలలో నల్లగొండ జిల్లా చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి (రాంపల్లి) శివారులో వెలసిన పురాతన శ్రీరామలింగేశ్వర స్వామి గుట్ట ఒకటి. త్రేతాయుగంలో స్వయంగా రాముడే ఈగుట్టపై ప్రతిష్టించిన లింగాన్ని రామలింగేశ్వర స్వామిగా భక్తులు పిలుస్తారు. నాటి నుండి ఈగుట్ట మహిమాన్విత క్షేత్రంగా వెలు గొందుతుంది. రామలింగేశ్వరుడు భక్తుల పాలిట కొంగు బంగారంగా... కోరిన కోరికలు తీర్చే దేవుడిగా ఈ ప్రాంతంలో విలసిల్లుతున్నాడు. ప్రతి సంవత్సరం గుట్ట వద్ద బ్రహ్మోత్సవాలను చుట్టుపక్కల ఎక్కడాలేని విధంగా అత్యంత వైభవంగా నిర్వహిస్తారు. ఈవార్షిక బ్రహ్మోత్స వాలను ఈనెల 22 నుంచి 28 వరకు కొనసాగే ఉత్సవాల కోసం గుట్టను దేవాదాయాశాఖ అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులు శోభాయమానంగా తీర్చిదిద్దారు.**



**స్వయంగా రాముడే ప్రతిష్టించిన లింగమే రామలింగేశ్వరుడు!!**
**చారిత్రకం, ఆధ్యాత్మికం... రాంపల్లి రామలింగేశ్వర స్వామిగుట్ట!!**
**25న రాత్రి అగ్నిగుండాలు, పెద్ద రథోత్సవం!!**
**ఈనెల 28వరకు స్వామివారి బ్రహ్మోత్సవాలు**

### స్థల పురాణం

లంకలో ఉన్న సీతను తీసుకొచ్చేందుకు రాముడు రావణునితో జరిగిన యుద్ధంలో రావణుడు అవసాన దశలో రాముని పిలుచుకొని రా! నేను పరమ శివభక్తుడుని, నా దైవానికి కోటిలింగాలు ప్రతిష్టిస్తానని మొక్కుకున్నాను. నీవు యుద్ధములో జయించినావు కనుక నా కోరిక పూర్తిచేయాలని కోరుతూ నేలపై వాలిపోయాడు. రావణాసురుని మరణ వాంగ్మూలము కోరిక మేరకు అయోధ్యకు వెళ్తూ మార్గమధ్యంలో రాముడు రాంపల్లి గ్రామాన్ని సందర్శించి గుట్టకింద భారీ నంది విగ్రహాన్ని, గుట్టపైన గర్భగుడిలో శివలింగాన్ని, పంచ లింగాలను దివ్యముహూర్తమున ప్రతిష్టించాడని ప్రతీతి. ఈవిధంగా స్థల ప్రాశస్తం పొందినదే రాంపల్లి అని ప్రజల నమ్ముతారు. ఇక్కడ శ్రీరాముడు స్వయంగా ప్రతిష్టించిన లింగమే శ్రీరామలింగేశ్వర స్వామిగా పిలవబడుతున్నది. ఈగుట్ట కింది భాగంలో కోనేరు, కుడి పక్కన శివాలయం, వెనుక భాగంలో పంచలింగాలు, కుడి ప్రక్కన రేణుకాదేవి పుట్ట రూపంలో దర్శనమిస్తుంది. పంచలింగాల దర్శనానికి గుట్ట కింద ఉన్న కోనేరులో స్నానం చేసి నందీశ్వరుడు దర్శించుకుని గుట్టపైకి వెళ్లాలంటే సుమారు రెండు వందల మెట్లు ఎక్కవలసి ఉంటుంది. రాతితో నిర్మితమైనది. శిథిలావస్థకు చేరడంతో మరమ్మతులు చేయించారు. ఈ గుట్టపై శివుని ఆలయం కూడా ప్రాకారాల దగ్గరనుండి గర్భగృహంలో పైకప్పు నిర్మాణాల కొరకు రాతిని వినియోగించటం ఆనాటి కాకతీయుల శిల్పకళా నైపుణ్యానికి ఈ ఆలయం ఇప్పటికీ ఆదర్శమే.

### రామలింగేశ్వర స్వామి గుట్ట వద్ద జాతర..చరిత్ర

కాకతీయ రాజు ప్రతాప రుద్రుని కాలంలో శివాలయం నిర్మించినట్లు శిలాశాసనం బట్టి తెలుస్తోంది. క్రీ.శ 1316 గుట్టపైన శివుని గుడి ఎంతో అద్భుతంగా నిర్మించడం జరిగినది. ప్రతాపరుద్రుడి భార్య ముప్ప మహాదేవి క్రీ.శ 1317లో జాతర ప్రారంభించినట్లు చారిత్రక ఆధారాలున్నాయి. అప్పటి నుండి రామలింగేశ్వర స్వామి భక్తుల కోరికలు తీర్చి పూజలు అందుకుంటున్నాడు. 1950 నుండి ప్రతి యేటా శివరాత్రి పర్వదినం సందర్భంగా గ్రామం నుండి దేవతామూర్తులను గుట్ట పైకి తీసుకొని వెళ్లి ఫాల్గుణ మాసం బహుళ అష్టమి నుండి చతుర్దశి వరకు వారం రోజుల పాటు ఉత్సవాలను అంగరంగ వైభవంగా జరుపుతారు. జిల్లా నలుమూలల నుండి అశేష భక్త జనం ఈ ఉత్సవాలకు తరలివస్తారు. కోరిన కోరికలు తీర్చే రామలింగేశ్వర స్వామి భక్తుల పాలిట ఇలవేల్పుగా విరాజిల్లుతున్నాడు. పార్వతీ పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవం, కుంకు మార్చనలు, పత్రి పూజలు, అగ్నిగుండాలు, రథోత్సవ కార్యక్రమాలలో భక్తులు అత్యంత నిష్టతో పాల్గొంటారు. భక్తులు అగ్ని గుండంలోని నిప్పుకణికలపై నడిచి తమ భక్తిని చాటు కుంటారు. భక్త జనసందోహంతో ఆప్రాంతమంత కిటకిట లాడుతూ, దైవ నామస్మరణతో మారు మోగనున్నాయి. ఆనవాయితీగా ఇప్పటికీ రైతులు ఎడ్లకు, వాహనాలకు పూజలు చేసి ఫలహార బండ్లతో గుట్ట వద్ద జరిగే జాతరకు ఊరేగింపుగా వెళ్తుంటారు. ముస్లిం సోదరులు కూడా అక్కడ ఉన్న దర్గాకు గంధం సమర్పించడం జరుగుతుంది.

### 24న హోమం, స్వామివారి కల్యాణ మహోత్సవం

శ్రీరామలింగేశ్వర స్వామి జాతర నేపథ్యంలో.. ఈ నెల 24న కల్యాణ మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహిస్తారు. ఈ కల్యాణోత్సవానికి భక్తుల తగ్గట్టుగా నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు.

### 25న అగ్ని గుండాలు, పెద్దరథోత్సవం

జాతరలో మరో ప్రత్యేక ఆకర్శణ అగ్నిగుండాలు, పెద్ద రథోత్సవం కార్యక్రమం. ఈ నెల 25న రాత్రి 11 గంటలకు అగ్నిగుండాలు, అనంతరం రమణీయంగా పెద్ద రథోత్సవం జరగనుంది. ఉత్సవ విగ్రహాలను అలంకరించి రథంపైకి చేరుస్తారు. వేదపండితుల మంత్రోచ్చరణలతో బాజా భజంత్రీల మధ్య భక్తులు తమ కోరికలు తీర్చాలని, స్వామి వారిని కోరుతూ రథోత్సవాన్ని నిర్వహిస్తారు. వేలాది మంది భక్తులు తరలివస్తారు.

### చేపట్టే కార్యక్రమాలు..

ఏటా పాల్గుణ బహుళ అష్టమి నుండి చతుర్దశి వరకు బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తారు. ఈనెల 22న ఉదయం విఘ్నేశ్వర పూజ, పుణ్య వాచనం, స్వస్తివాచనం, అఖండ దేవస్థాపనం, ధ్వజారోహణం, 23న స్వామివారికి అభిషేకం, అంకురార్పణ, 24న రుద్రహోమము, భక్తాంజనేయ స్వామికి అభిషేకం, రాత్రికి శ్రీశ్రీశ్రీ పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం అనంతరం చిన్న రథోత్సవం, 25న సాయంత్రం పలహారపు బండ్లు, రాత్రికి అగ్నిగుండాలు, కుంబాభిషేకము, పెద్ద రథోత్సవం, కోలాట బృందం సాంస్కృతిక కార్యక్రమాలు, 26న శ్రీపార్వతీదేవికి కుంకుమార్చనలు, దైవదర్శనాలు, 27న రాత్రి 11 గంటలకు చక్ర రథోత్సవం, గ్రామ కళాకారులచే యక్షగానం వీధి భాగవతం, 28న తెల్లవారుజామున గుట్ట వద్ద నుండి పార్వతీ పరమేశ్వరులు గ్రామంలోని గర్భగుడి ప్రవేశం జరగడంతో ఉత్సవాలు ముగుస్తాయి.





# నల్గొండ జిల్లాను నెంబర్ I గా మారుస్తాం..

**-2000 కోట్లతో ఉమ్మడి నల్గొండ జిల్లాలో రోడ్లు-ఉగాది నుండి రాష్ట్ర వ్యాప్తంగా సన్నబియ్యం**
**-సాగర్ ఆయకట్టు లో రబీ సీజన్ లో చివరిగింజ చేతికి వచ్చే వరకు నీరు అందిస్తాం**
**మంత్రులు నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి**

*పాలకవీడు :మార్చి 23 ప్రభాతవార్త :*

ఉగాది నుండి రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి ఒక్కరికి 6 కేజీల సన్నబియ్యం ఉచితంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి చేతుల మీదుగా హుజూర్నగర్ పట్టణం నుండి పంపిణి ప్రారంభిస్తామని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం పాలకవీడు మండలం జానపహాడ్ లోని దర్గా దర్శించుకొని డేక్కన్ సిమెంట్ అతిధి గృహం నందు రాష్ట్ర ఆర్ !! బి, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి



వెంకటరెడ్డి, ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలతో కలిసి జిల్లా అభివృద్ధి పై చర్చించుకున్నా విషయాలను రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రెస్ మీట్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గతంలో వేలకోట్లు ఖర్చు పెట్టి దొడ్డు రకం బియ్యం ఇవ్వటం తో వాటిని తినకుండా కోళ్ల ఫారాలకి, బీర్ల కంపెనిలకి, రీ సైకిలింగ్,కాకినాడ పోర్ట్ ద్వారా అక్రమంగా తరలించి దుర్వినియోగ పర్చారని అందుకే ప్రజల కొరకు ప్రతి ఒక్కరు సన్న బియ్యం తినేలా సోనియాగాంధీ గారి నాయకత్వంలో ప్రవేశ పెట్టిన ఆహార భద్రత చట్టం ని పటిష్ట పరుస్తూ తెలంగాణ లోని 3.2 కోట్ల మందికి(84 శాతం) కడుపు నింపేలా ఉగాది నాడు ప్రారంభించి ఏప్రిల్ నెల నుండి ప్రతి ఒక్కరికి 6 కేజీల సన్నబియ్యం అందిస్తామని తెలిపారు. ఉమ్మడి జిల్లాలో అన్ని సాగునీటి ప్రాజెక్ట్ లకి ప్రాధాన్యత నిస్తూ అనుకున్న సమయానికి పూర్తి చేసి జిల్లాను సస్య శ్యామలం చేస్తాం అని తెలిపారు. ఎస్



యల్ బి సి, డిండి ప్రాజెక్ట్, నెల్లికల్లు,నాగార్జున సాగర్ ఎడుమ కాల్వ కి మరమ్మత్తులు, ఎ యమ్ ఆర్ కి మరమ్మతులు చేపిస్తామని ఇటీవలే గంధమల్ల కి క్యాబినెట్ ఆమోదం పొందామని త్వరలో పనులు ప్రారంబిస్తామని తెలిపారు. కృష్ణ నదిలో నీటి కొరతకు కారణం గత ప్రభుత్వమే అని 512 టి యమ్ సి లు ఆంధ్రకి ఇచ్చి, 299 టి యమ్ సి లకి మాత్రమే తెలంగాణ కి వచ్చేలా ఒప్పందం చేసికున్నారని అలాగే పోతిరెడ్డిపాడు కేపాసిటి పెంచిన, ముచ్చికల్లు వద్ద డబుల్ నీళ్ల ఆంధ్ర వారు తరలించెందుకు గత ప్రభుత్వ పాలకులు సహాయం చేసారని మేము వచ్చాక క్రిష్ణ నది బోర్డు మేనేజ్ మెంట్ తో మాట్లాడుతూ తెలంగాణ వాటాని పెంచేవిదంగా పోరాడుతున్నామని తెలిపారు. శ్రీశైలం ప్రాజెక్టు నుండి విద్యుత్ తయారు చేసి 5 టి యమ్ సి ల నీరునాగార్జున సాగర్ ప్రాజెక్ట్ కి తరలించి ఎడమ కాల్వ, ఎ యమ్ ఆర్ ద్వారా నీరు విడుదల చేసి చివరి ఆయకట్టు వరకు రబీ సీజన్ లో వేసిన వరి ప్రతి గింజ ఇంటికి చేరేంతవరకు సాగు నీరు అందిస్తామని తెలిపారు. తదుపరి రాష్ట్ర ఆర్ !! బి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో 2000 కోట్లతో పలు రోడ్లు నిర్మించి ఉమ్మడి జిల్లాను అభివృద్ధి లో నెంబర్ 1 గా ఉంచుతామని వివరించారు. ఎస్ ఎల్ బి సి సొరంగం ని గతంలో వై యస్ ఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నపుడు ప్రారంభించి 30 కి మి లు పూర్తి చేశామని తదుపరి వచ్చిన ప్రభుత్వం పదేళ్లు కాళేశ్వరం పేరుతో కాలయాపన చేసి మిగిలిన ప్రాజెక్ట్ లను వదిలేసారని మా ప్రభుత్వం రాగానే యస్ యల్ బి సి సొరంగం నిర్మాణం పూర్తి చేయుటకు అమెరికా వెళ్ళి ర్యాబిస్ కంపెనీ తో చర్చించి పనులు ప్రారంభించామని,కానీ పనుల్లో సొరంగం కూలడం దురదృష్టం అని, బ్రహ్మణవెల్లెళ్ళలకి 200 కోట్లు పదేళ్ల ఇవ్వకుండా పెండింగ్ లో ఉంచారని మేము రాగానే పూర్తి చేసి ముఖ్యమంత్రి గారి చేతుల మీదుగా ప్రారంభించమని తెలిపారు. సోమవారం యస్ యల్ బి సి పనులపై ముఖ్యమంత్రి గారితో సమావేశంలో ఎలా ముందుకు వెళ్లాలో నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. దేవాదుల ద్వారా సూర్యాపేట, తుంగతుర్తి నియోజకవర్గం లకి నీరు ఇస్తామని తెలిపారు. 1000 కోట్లతో రైల్వే



బ్రిడ్జ్ లు, 140 కోట్లతో దామరచెర్ల వద్ద బ్రిడ్జి నిర్మించేందుకు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి అనుమతి ఇచ్చారని తెలిపారు. గత పాలకులు10 టి యమ్ సి లు నీరు జగన్ మోహన్ రెడ్డి కి తాకట్టు పెట్టి నీరు తరలించేలా సహకరించరని అన్నారు. మేము గెలిచిన అప్పుడు నుండి ఇంట్లో ఉండకుండా ప్రజల మధ్యలో ఉంటూ అభివృద్ధి, సంక్షేమం పై నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం లో నల్గొండ ఎంపీ రఘు వీర్ రెడ్డి, ఉమ్మడి నల్గొండ జిల్లా ఎమ్మెల్యేలు పద్మావతి రెడ్డి, బి లక్ష్మా రెడ్డి, జై వీర్ రెడ్డి, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, మందుల సామెల్, వేముల వీరేశం, బాలు నాయక్, బీర్ల ఐలయ్య, అనిల్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, మదర్ డైరీ చైర్మన్ గుత్తా అమిత్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సుబ్బారావు భూక్య గోపాల్, మోతిలాల్ నేరేడుచర్ల మాజీ మున్సిపల్ చైర్మన్ బత్తలకూరి ప్రకాష్ తదితరులు తదితరులు పాల్గొన్నారు

## వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి కృషి



*నడిగూడెం, మార్చి 23, ప్రభాతవార్త:*

నడిగూడెం మండల పరిధిలోని కరివిరాల గ్రామంలో కోదాడ వ్యవసాయం మార్కెట్ ఆధ్వర్యంలో మెగా పశువైద్య శిబిరాన్ని కమిటి చైర్పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ ఆదివారం ప్రారంభించారు . ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి సూచనలు సలహాలు సహకారం తో మార్కెట్ అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నామన్నారు. వ్యవసాయ మార్కెట్ ద్వారా నియోజకవర్గంలో ఉన్న మండల లో మండలానికి ఒక రోజు చొప్పున పశు వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు పశువులకు పరీక్షలు చేయించి సంబంధిత డాక్టర్ ల తో కావలసిన మందులు రైతులకు అందిస్తున్నామన్నారు రైతులు వ్యాపారస్తులు నేరుగా పశువుల సంతలోనే అమ్మకాలు కొనుగోలు వ్యాపారాలు చేసుకోవాలన్నారు శని ఆదివారం తోపాటు మేకల సంతను గురువారం నాడు ఏర్పాటు చేసినట్లు రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు అందరూ సహకరిస్తేనే సంతకు పూర్వం వస్తుందని సంత అభివృద్ధికి ప్రతి ఒక్కరు అండగా నిలబడాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బషీర్ డాక్టర్లు రవికుమార్ అఖిలప్రియ మెంబెర్స్ మల్లు వెంకట్ రెడ్డి తమ్మనబోయిన వీరబాబు చింతలకుంట్ల సూర్యం పోలంపల్లి వెంకటేశ్వర్లు గ్రేడ్ వన్ సెక్రటరీ రాహుల్ మాజీ సర్పంచ్ గుర్రం నీలిమ గాంధీ పాతకోట్ల నాగేశ్వరరావు రామ్ రెడ్డి వెంకట్ రెడ్డి గ్రామశాఖ మిడిదొడ్డి శ్రీను నర్రా వెంకటరెడ్డి నర్సిరెడ్డి ఎస్ కే నజీర్ నరేందర్ రాములు. గోపాలమిత్ర రామకృష్ణ మహేష్ తదితరులు ఉన్నారు.

## రక్తదాన శిబిరంలో పండ్ల పంపిణీ

*కోదాడ, మార్చి 23, ప్రభాతవార్త:*

సినీ నటుడు రామ్ చరణ్ పుట్టినరోజు వేడుకలను పురస్కరించుకొని ఆదివారం రాంచరణ్ అభిమాన సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు కుడుమల శివ ఆధ్వర్యంలో పట్టణంలో రక్తదాన శిబిరం నిర్వహించబడింది. ఈ శిబిరంలో రక్తదాతలకు సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో పండ్లు, బ్రెడ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షురాలు గరినే ఉమామహేశ్వరి శ్రీధర్ మాట్లాడుతూ రక్తదానం అన్ని దానాల కెల్లా గొప్ప దానం అన్నారు. రక్తదానంతో మరొకరి ప్రాణాన్ని నిలబెట్టడానికి అవకాశం ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరు రక్తదాన కార్యక్రమాలలో పాల్గొనాలని ఆమే ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సంఘం ప్రధాన కార్యదర్శి ఒరుగంటి విజయలక్షి ్మ పాండు, డోగుపర్తి హైమావతి, ఒరుగంటి స్వాతి, పట్టణ ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి పందిరి సత్యనారాయణ తదితరులు

# చత్రఖానిగూడెం ఆడపడుచుల ఆత్మీయ సమ్మేళనం..

### మూడు తరాలకు చెందిన మహిళలు ఒకే చోట చేరి సందడి...

*బీబీనగర్, మార్చి 23 ప్రభాతవార్త:*

“స్నేహితుల గెట్ టుగెదర్, ఓల్డ్ స్టూడెంట్స్ కలవడం వంటి అనేక సమ్మేళనాలకు భిన్నంగా ఒక గ్రామానికి చెందిన మూడు తరాల ఆడబిడ్డలు ఆత్మీయ సమ్మేళనం జరుపుకోవడం మీరు విన్నారా..? ఆడబిడ్డల ఆత్మీయ సమ్మేళనం ఎక్కడో తెలుసుకోవాలంటే ఈ స్టోరీని





చదవాల్సిందే"..సాధారణంగా పూర్వ విద్యార్థులు, కాలనీవాసులు, ప్రఖ్యాత సంస్థల్లో పనిచేసిన ఉద్యోగులు ఆలుమిని పేరుతో ఆత్మీయ సమ్మేళనాలు జరుపుకుంటారు. వివిధ రాష్ట్రాలు, దేశాల్లో స్థిరపడిన వారు కూడా ఆత్మీయ సమ్మేళనాలు జరుపుకుంటారు. సంస్థలు, రాజకీయ పార్టీలు కూడా ఆత్మీయ సమ్మేళనాలను నిర్వహిస్తుంటారు. అందరూ ఒక చోట చేరి ఆత్మీయంగా పలకరించుకొని తమ జ్ఞాపకాలను నెమరు వేసుకుంటారు. ఈ 5 జీ జమానాలో కూడా అంతేనా.. ఇంతేనా అంటూ నిట్టూరిస్తే ఎలా? అంటూ కొత్త ట్రెండుకు శ్రీకారం చుట్టారు. యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం కొండమడుగు చత్రఖాని గూడెం గ్రామానికి చెందిన ఆడపడుచులు పెళ్లి చేసుకుని వివిధ ప్రాంతాల్లో స్థిరపడ్డారు. పెళ్లయిన తర్వాత ఎక్కడెక్కడో వేరు వేరు ఉళ్ళల్లో ఉంటున్న ఆడపడుచులు ఈ సమ్మేళనం పుణ్యమా అని ఎన్నో సంవత్సరాల తర్వాత కలుసుకున్నారు. ఈ గ్రామానికి చెందిన ఆడబిడ్డలు అందరికీ భిన్నంగా ఆత్మీయ సమ్మేళనాన్ని జరుపుకున్నారు. వివాహాలు జరిగి వివిధ ప్రాంతాల్లోని అత్తవారిళ్లకు వెళ్ళిన మూడు తరాలకు చెందిన ఆడబిడ్డలు ఒకచోట చేరి ఆత్మీయంగా పలకరించుకున్నారు. ఊరితో తమకు ఉన్న అనుబంధాన్ని, వివాహానికి ముందు ఉన్న తమ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. తమ కుటుంబ వివరాలు చెప్పుకున్నారు. ఈ అంత్యాక్షరి, మ్యూజికల్ చైర్, దాండియా, బతుకమ్మ తదితర ఆటలు ఆడారు, పాటలు పాడారు. ఎన్నో ఏళ్ల తర్వాత తొలిసారి కలుసుకున్న వారు భావోద్వేగానికి లోనయ్యారు. ఉల్లాసంగా గడిపారు. రోజంతా సంభూరాలు చేసుకున్నారు. నా బిడ్డలందరూ నా దగ్గరికి వచ్చారు అని ఆ ఊరు సంతోషంగా ఉప్పొంగిపోయిన రోజు అది. ఊరు అంటే ఊరు కాదు, జ్ఞాపకాల తోట. కండంతరాలు దాటిన ఆ పరిమళం మనసును వీడిపోదు. కొండమడుగు గ్రామానికి చెందిన సుమారు 95 మంది ఆడపడుచులు ఈ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఎన్నో సంవత్సరాల తర్వాత కలుసుకున్న ఆడపడుచులు ఉత్సాహంగా, ఉల్లాసంగా గడిపి వీడ్కోలు తీసుకుని తమ సొంత ఊళ్లకు వెళ్ళిపోయారు. ఇలాంటి ఆడబిడ్డల ఆత్మీయ సమ్మేళనం జరుపుకోవడం ఈ ప్రాంతంలో ఇదే తొలిసారి. ఈ సందర్భంగా నూరేళ్లు నిండిన ఆడపడుచు మాదిరెడ్డి రత్నమ్మ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆల్వ శోభ, అరుణ, గడ్డం ఇందిరా, మంగ, లక్షి ్మ, ప్రమీల, స్వరూప, జగదాంబ, శారదమ్మ, రాములమ్మ, చంద్రకళ, కళమ్మ, ఉమా ఉమాదేవి తదితరులు ఉన్నారు.

# మతోన్మాద శక్తులను దేశం నుండి తరిమికొట్టాలి

## -ఘనంగా భగత్‌సింగ్ వర్ధంతి

*మిర్యాలగూడ, మార్చి 23 ప్రభాతవార్త*




మతోన్మాద, సామ్రాజ్యవాద శక్తులకు వ్యతిరేకంగా పోరాటమే భగత్‌సింగ్‌కు ఇచ్చే నిజమైన నివాళి అని, యువత ప్రపంచాన్ని అధ్యయనం చేయాలని, లేకపోతే పిడివాదం వైపుకు వెళ్తారనిడివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రవినాయక్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్‌లుఅన్నారు. అనంతరం భగత్‌సింగ్ 94వ వర్ధంతిని పురస్కరించుకొని అయన చిత్రపటానికి పూలమాలలు వేసినివాళులర్పించి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భగత్‌సింగ్ బ్రిటిష్ వారితో పోరాటంచేస్తూనే మతోన్మాదంపై పోరాటం చేశారని, నేటి యువత అధ్యయనం చేయడం ద్వారానే సమాజాన్ని మార్చే అవకాశం ఉందన్నారు. అర్‌ఎస్‌ఎస్ బిజెపి భావజాలు నేటి యువతను చందస భావాల వైపు తీసుకెళ్తుందని, శాస్త్రీయ దృక్పథంతో శాస్త్రీయ భావాలతో యువత ముందుకు రావాలన్నారు. మతోన్మాద శక్తులను దేశం నుండితరిమి కొట్టాలని యువతకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు జగన్‌నాయక్, సైదా, వదూద్, పల్లా బిక్షం, గోవర్థన, వీరన్న, నాగరాజు, శ్రీను, రవి, మోహన్, రంగా తదితరులు పాల్గొన్నారు. ఎంసిపిఐయు అధ్వర్యంలో..భగత్‌సింగ్ భౌతికంగా కన్నుమూసి శతాబ్ధం అయినప్పటికీ అయన త్యాగం వెదజల్లిన పరిమళాలు ఈ దేశాన్నినడుపుతూనూ ఉన్నాయని ఎంసిపిఐయు రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వస్కుల మట్టయ్య, ఎంసిపిఐయు రాష్ట్ర కమిటి సభ్యులు పోతుగంటి కాశీ, ఏఐఎఫ్టివై జిల్లా కార్యదర్శి కిరణ్‌లు అన్నారు. అదివారం మిర్యాలగూడపట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కామ్రేడ్ భగత్‌సింగ్‌రాజ్ గురుసుఖ్‌దేవ్ 94వ




వర్ధంతి సభను వస్కులభరత్ అధ్యక్షతన నిర్వహించారు. అనంతరం అయన చిత్రపటానికి పూలమాలలు వేసినివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మల్లేష్, రమణ, సందీప్, గురువయ్య, వీరన్న, మురళీ, హరీష్, మహేందర్, ఇమ్మానియేల్, లక్ష్మణ్, శేఖర్, పుల్లయ్య, యాదగిరి తదితరులు పాల్గొన్నారు. నేటి యువత భగత్‌సింగ్ బాటలో నడవాలి: లింగానాయక్ నేటి తరం యువత ప్రతి ఒక్కరూ భగత్‌సింగ్‌రాజ్ గురు సుఖ్‌దేవుల బాటలో నడవాలని ఏఐవైఎఫ్ అఖిలభారత యువజనసమాఖ్య డివిజన్ వర్కింగ్




ప్రెసిడెంట్ దీరావత్ లింగానాయక్ అన్నారు. అదివారం భగత్‌సింగ్‌రాజ్ గురుసుఖ్‌దేవ్ వర్ధంతిని స్థానిక సిపిఐ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం అయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శులు ఎండి సయ్యద్, జిల్లా యాదగిరి, దళిత హక్కుల రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు వల్లంపట్ల వెంకన్న, పోలేపల్లి ఉదయ్‌కుమార్, నరసమ్మ, విజయమ్మ, అలివేలు, నాగమ్మ, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ వార్త

## అలరించిన సినీ స్వరాభిషేకం

### -కళాకారులు ప్రతిభచూపి జాతీయస్థాయిలో రాణించాలి



*మిర్యాలగూడ, మార్చి 23 ప్రభాతవార్త*

మిర్యాలగూడ పట్టణంలోని శాంతినగర్‌లో గల శ్రీ సీతారామాంజనేయస్వామి దేవాలయంలోకమిటి సహాయ సహకారాలతో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని సినీ స్వరాభిషేకం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుండి యవకులు హాజరై లైవ్ ట్రాక్‌పైన ఘంటసాల జేసుదాసు బాలసుబ్రమణ్యంపాటలు పాడి సభికులను అకట్టుకున్నారు. ఈ సందర్భంగా అలయ కమిటి నిర్వాహకులుమాట్లాడుతూ మిర్యాలగూడ కళాకారులు తమ ప్రతిభ చూపి జాతీయస్థాయిలో రాణించాలన్నారు. తమ కమిటి ఎల్లప్పుడు కళాకారులకు సహాయ సహకారాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు ఏల సత్యనారాయణ, ఎం. సత్యనారాయణచారి, జె. శ్రీనివాసచారి, కె. శ్రీనివాస్, కందుకూరి సుదర్శన్, కె. మురళీధర్, ప్రతాప్, షేక్. బాబ, ఎల్. సత్యనారాయణ, ఎల్లయ్య, అండాలు, పి. సుజాత, శైలజ, సరస్వతి, నవ్య, మౌనిక, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

*మిర్యాలగూడ, మార్చి 23 ప్రభాతవార్త*



మిర్యాలగూడ మండలం యాద్గార్‌పల్లిలోని జడ్‌పిహెచ్‌ఎస్ హైస్కూల్‌లో పూర్వ విద్యార్థులు అదివారం సమ్మేళనకార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. 2003-2004 సంవత్సరం విద్యార్థిని విద్యార్థులు 21 వసంతాలు పూర్తి చేసుకొని విద్యార్థులుఅందరూ కలిసి గడిచిన వారంతా ఒక్కటిగా ఇలా సమ్మేళనం జరుపుకోవడం ఎంతో మందికి స్నేహపూర్వక భావాన్ని కలిగిస్తుందన్నారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు లింగారెడ్డి, నాగార్జునరెడ్డి, భవాని, బాలునాయక్‌లను ఘనంగా సన్మానం చేసి మెమోంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు రాంకుమార్, గీత, రామకృష్ణ, శ్రీనివాస్, జ్యోతి, రెహనా, శివకుమార్, వెంకన్న, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## మామిడి సత్యనారాయణయాదవ్‌కు ఉగాది పురస్కారం

*మిర్యాలగూడ, మార్చి 23 ప్రభాతవార్త*



మిర్యాలగూడ పట్టణానికి చెందిన ప్రముఖ వాస్తు శిల్పి, వాస్తురత్న, వాసు బ్రహ్మ ప్రముఖ వాస్తు సిద్ధాంతిమామిడి సత్యనారాయణయాదవ్‌కు విశ్వావసు నామ సంవత్సరం ఉగాది పురస్కారంతో సత్కారం చేశారు. ఏపిలోని విజయవాడ హోటల్‌గోల్డెన్‌వేలో విశ్వజ్యోతి విజ్ఞాన సంస్థ నిర్వహించిన సనాతన ధర్మ, వైదిక జ్యోతిష్య సమేళంలో విశ్వావసు నామ సంవత్సరం ఉగాది పురస్కారంతో పాటు సత్యనారాయణయాదవ్‌కు అవార్డును అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీపుచ్చా శ్రీనివాస్‌రావు, శ్రీ పాలపర్తి శ్రీకాంతశర్మ, శ్రీ అదిపూడి శివసాయిరామ్, శ్రీ లక్కావరుల విజయ సుబ్రమణ్యసిద్ధాంతిలతో పాటు పలువురు వాస్త, జ్యోతిష్య వేదపండిత్రులు, అర్చక పురోహితులు తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలంలో సీతారాముల కళ్యాణోత్సవానికీ మంత్రి శ్రీధర్ బాబుకు ఆహ్వానం

*మంథని ప్రభాతవార్త*

ఏప్రిల్ 6 న భద్రాచలంలో జరిగే శ్రీ సీతారామచంద్ర కళ్యాణ మహోత్సవానికి రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్ బాబుకు దేవాలయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్య కమిషనర్ శ్రీధర్ ఎగ్జిక్యూటివ్ అధికారి రమాదేవిలు శనివారం ఆహ్వానం అందించారు.

## భగత్ సింగ్ స్ఫూర్తితో మతోన్మాదంపై పోరాడాలి

*.వేములపల్లి, మార్చి 23ప్రభాతవార్త*



:భగత్ సింగ్ స్ఫూర్తితో మతోన్మాదంపై పోరాడాలని డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రవినాయక్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ పిలుపునిచ్చారు. ఆదివారం స్వాతంత్ర సమరయోధులు భగత్ సింగ్ 94వ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలో ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ మండల కమిటీల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు ఆయన మాట్లాడుతూ రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన భగత్ సింగ్ షహీద్ స్ఫూర్తితో మతోన్మాదంపై పోరాడాలని అన్నారు. భగత్ సింగ్ దేశ స్వాతంత్ర్యం కోసం నూనూగు మీసాల వయసులో ఉరికంబాన్ని ముద్దాడారని తెలిపారు. దేశ స్వాతంత్రం కోసం భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ లు తమ జీవితాలను తునప్రాయంగా త్యాగం చేశారని తెలిపారు. కానీ నేటి యువత, విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసలు అవ్వకుండా భగత్ సింగ్ కోరుకున్నటువంటి స్వేచ్ఛ సమానత్వం విద్యా ఉపాధి కొరకు పోరాడాలని పిలుపునిచ్చారు..విద్యార్థుల హాస్టల్ సమస్యలు డైట్ మెస్ చార్జీలు ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని కోరారు యువతకు యూత్ డిక్లరేషన్ అమలు చేసి జాబ్ క్యాలెండర్ విడుదల చేసి బ్యాక్లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రములో ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ మండల కమిటీల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడాన్ని వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ పాదూర్ గోవర్ధన, మాజీ ఎంపీటీసీ చల్లబట్ల చైతన్య, డీవైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు పతాని శ్రీను, జిల్లా కమిటీ సభ్యులు చల్లబట్ల ప్రణీత్ రెడ్డి, ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి సైదా నాయక్, మండల కార్యదర్శి పుట్ట సంపత్, డివైఎఫ్ఐ మండల నాయకులు వడ్డగాని సైదులు, మల్లికంటి నరేష్, పుట్టల సైదులు, రాజు, వంశీ, పవన్, వెంకటేష్ పాల్గొన్నారు.

## పదవ తరగతి బ్యాచ్ మిత్రుల ఆర్థిక సహాయం

*.నాగారం మార్చి 23*

మండల పరిధిలోని డి కొత్తపల్లి గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ మర్రిపల్లి శ్రీనివాస్ ఇటీవలే అనారోగ్యం తో మరణించగా ఆదివారం పదవ తరగతి 2003 బ్యాచ్ చెందిన మిత్రులు ఆయన కుటుంబాన్ని సందర్శించి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులకు 31000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. పరామర్శించిన వారిలో సురేష్ ,చంద్రకాంత్, చందర్ రామకృష్ణ, అంజయ్య, లింగయ్య శ్రీను, రవి, లింగమల్లు, మల్లయ్య, నరేష్, బాలరాజు, ఖాజమ్మ, సునీత, రాములు ,వీరయ్య సైదులు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పోరాటయోధుడు భగత్ సింగ్ 94 వ వర్ధంతి

*హుజూర్ నగర్ టౌన్, మార్చి 23, ప్రభాతవార్త :*

బ్రిటిష్ పాలనలో దేశ స్వాతంత్రం కోసం నవ్వుతూ ఉరికంబా లెక్కిన యువ కిశోరాలు భగత్ సింగ్,రాజ్ గురు,సుఖదేవ్ ల 94వ వర్ధంతి సందర్భంగా ఆదివారం సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నాయకులు పట్టణంలో టు కే రన్ నిర్వహించారు ఈ సందర్భంగా పట్టణ కార్యదర్శి పల్లె వెంకటరెడ్డి మాట్లాడుతూ మాదేహం మొక్కలైన భరిస్తాం కానీ ఈ దేశాన్ని ముక్కలు కానివ్వం అంటూ నినదించి న గొప్ప స్వతంత్ర పోరాట విప్లవ యో ధులు కామ్రేడ్ భగత్ సింగ్ అన్నారు. ఈదేశంలో దోపిడి శక్తుల పెత్తనం ఏ రూపంలో ఉన్న ఈదేశ స్వతంత్రం సంపూర్ణం అయినది కాదు అని నిన దించి పోరాడిన ధీరుడు భగత్ సింగ్ అన్నారు.



చిన్నతనం నుండి విపరీత మైన దేశభక్తి కలిగి ఉన్నా అతని త్యాగం బ్రిటిష్ పాలన నుండి విముక్తి మాత్రమే కోరుకోలేదని సామాజిక విప్లవాన్ని కోరుకున్నాడని ఇంక్వి లాబ్ జిందాబాద్ నినాదం ద్వారా సమా జంలో ఉన్న అన్ని రకాల అన్యాయా లను తుడిచి పెట్టాలని పోరాట పటిమ తో ముందుకు సాగాడన్నారు .,పేద మధ్య తరగతి తేడాలు లేకుండా కులం,మతం ప్రాంతం బేధం లేని సమాజం కోసం ఆయన ప్రాణ త్యాగం చేశాడని, ఆయన ఆశయాలకు అను గుణంగా పనిచేసి నప్పుడు మాత్రమే ఆయన ఘనమైన నివాళులు అర్పిం చిన వారమవుతామన్నారు నేటి యువత ఆయన స్ఫూర్తితో సమాజం లో జరుగు అన్యాయాలపై ఆందోళన పోరాటాలు నిర్వ హించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు దుగ్గి బ్రహ్మం, పట్టణ కమిటీ సభ్యులు శీలం శ్రీను, రేపాకుల మురళి పిన్నపరెడ్డి వెంకట రెడ్డి జక్కు ల వెంకటేశ్వర్లు, రేపాకుల వీరస్వామి, ఎలక సోమయ్య గౌడ్, పాశం వీరబా బు శీలం వెంకన్న, పంగా వెంకటి గణ ప వరపు శ్రీను మీసాల వీరబాబు, చింతకాయల పర్వతాలు, ఇంటి తిరపయ్య, తాటికొండ కిషోర్, ముసిని షంబయ్య, వెంకటేష్ నాయక్, వట్టి కూటి విజయ్, వల్లపు దాసు శ్రీను ఇందిరాల శ్రీను తదితరులు పాల్గొన్నారు

# లౌకికతత్వమే కాంగ్రెస్ పార్టీ విధానం



**మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి**

*హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 23 ప్రభాతవార్త*

లౌకికతత్వమే కాంగ్రెస్ పార్టీ విధానం, పునాది అని భారీ నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని ఉస్మానియా మజీద్‌లో ఇఫ్తార్ విందు కార్యక్రమంలో మాట్లాడుతూ వివక్షత లేకుండాఅన్ని వర్గాల ప్రజలు కలిసి భిన్నత వ్ంలో ఏకత్వంతో దేశాన్ని అభివృద్ధిలోకి ముందుకు తీసుకు వెళ్లడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని అన్నారు. మైనార్టీల సంక్షేమంతోపాటు రక్షణ కల్పించే బాధ్యతలో ఎప్పుడు ముందుంటానని తెలిపారు. హుజూర్‌నగర్ పట్టణంలో అన్ని వసతులతో కూడిన షాదీఖానాను రూ.50 లక్షలతో ని ర్మించి ఇవ్వడం జరిగిందని, ప్రస్తుతం షాదీఖానా స్థలం కోట్ల రూపాయల విలువ చేస్తుందని



అన్నారు. మేళ్లచెరువు, పెదవీడు, నేరేడుచర్ల,రఘునాధపాలెం తదితర ప్రాంతాలలో ఎక్కడా ముస్లిం జనాభా ఎక్కువగా ఉందో అక్కడవారి వివాహ శుభకార్యాల కోసం కోట్ల రూపాయలు వెచ్చించి షాదీఖానాలు నిర్మించి ఇచ్చానని తెలిపారు. ఉస్మానియా మజీద్ కమిటి ఏర్పాటు విషయంలో ముస్లింలంతా విభేదాలను పక్కనపెట్టి ఐక్ యంగా ఉండి ముందుకు సాగాలని హితవు పలికారు. పలువురు ముస్లిం నాయకులు ఆయనను టోపిలు, రుమాళ్లతో ప్రత్యేకంగా సన్మానించారు. కబరస్థాన్ నిర్మాణం కోసం మరో రూ.50 లక్షలు మంజూరు చేయాలని, డబుల్ బెడ్‌రూం ఇండ్లలో పేద ముస్లింలకు అవకాశం ఇవ్వాలని కోరగా సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కె. సూర్యనారాయణ, తహసిల్దార్ నాగార్జునరెడ్డి, ముస్లిం మైనార్టీ నాయకులు నిజాముద్దీన్,మనూ స్ర్ అలీ,మజీద్, అజీజ్‌పాషా, సైదామేస్త్రీ, బిక్కన్,షఫీ, కాంగ్రెస్ పార్టీ పట్ట ణ అధ్యక్షుడు తన్నీరు మల్లి కార్జున్‌రావు,చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్, సంపత్‌రెడ్డి, అరుణ్‌కుమార్ దేశ్‌ముఖ్,ఆ దెర్ల శ్రీనివాసరెడ్డి, శివరాంయాదవ్, సైదులునాయక్, పెండెం శ్రీనివాస్‌గౌడ్,గల్లా వెంకటేశ్వర్లు,గంజి శివ,కోడి ఉపేందర్‌యాదవ్,కోలపూడి యోహాన్ తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయానికి డిస్ప్లే లైటింగ్‌బోర్డు అందజేత



*హుజూర్‌నగర్ రూరల్,మార్చి23,ప్రభాతవార్త:*

హుజూర్‌నగర్ మండలం బూరుగడ్డ గ్రామంలోని శ్రీ ఆదివరాహలక్ష్మీనృసింహ వేణుగోపాలస్వామి దేవాలయంనకు త్రీడిఎల్ఈడి డిస్ప్లేలైటింగ్ బోర్డును గరిడేపల్లి మండలం కల్మలచెరువు గ్రామానికి చెందిన పాశం లచ్చిరెడ్డి సరిత,నవ్యలు ఆదివారం అందజేసారు.బోర్డు విలువ రూ 15 వేలు ఉంటుందని వారుతెలిపారు.కార్యక్రమములో ఆలయచైర్మన్ యరగాని గురవయ్య ధర్మకర్తలు, ఈవో ఎంపి లక్ష్మణరావు, అర్చకులు ముడుంబై హరీష్ కుమారాచార్యులు, ఆలయసిబ్బంది,భక్తులు పాల్గొన్నారు.

## సామాజిక కార్యకర్తకు ఉగాది పురస్కారం

*నడిగూడెం, మార్చి 23, ప్రభాతవార్త:*

నడిగూడెం మండల కేంద్రానికి చెందిన వ్యవసాయ సామాజిక కార్యకర్త, వ్యవసాయ జర్నలిస్ట్ మొలుగూరి గోపయ్య గత కొద్ది రోజులుగా స్వచ్ఛం దంగా చేస్తున్న ప్రకృతి వ్యవసాయం పై రైతు చైతన్య కార్యక్రమాన్ని గుర్తించి ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా గుండెప్పాదు ఎన్ ఆర్ ఎస్ ఫంక్షన్ హాల్ లో జయశంకర్ భూపాలపల్లి జిల్లా వ్యవసాయ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఉగాది పురస్కారం అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ శాస్త్రావేత్త డాక్టర్ జలపతి రావు, సంస్థ ప్రతినిధి సిరికొండ తిరుపతి రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గోపయ్య మాట్లాడుతూ ఈ పురస్కారం అందుకోవడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.

## ఘనంగా పూర్వవిద్యార్థుల సమ్మేళనం



*హుజూర్‌నగర్ రూరల్,మార్చి23,ప్రభాతవార్త:*

హుజూర్‌నగర్ మండలంలోని అమరవరం జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల లో పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని అలనాటి విద్యార్థులు ఆదివారం ఘనంగా జరుపుకున్నారు.2004..2005 10వ తరగతి బ్యాచ్ విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.పాఠశాలలో ఆనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు.ఆటపాటలతో ఆహ్లాదమైన వాతావరణం లో సంతోష కరంగా కార్యక్రమాన్ని జరుపుకున్నారు.నాడు తమకు విద్యాబుద్ధులు నేర్పించిన ఉపాధ్యాయులు రామిరెడ్డి,హుస్సేన్,సాజిద్,అలీ,శాస్త్రి,జానీ బేగం,నర్స కుమారి, బాలసైదా లను శాలువాలు పూలమాలతో సత్కరించారు.ఈ సందర్భంగా ఆటపాటలతో తమ జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ గడిపారు.కార్యక్రమంలో బానోతు రాజు,గోపాలకృష్ణ, సంతోష్,ఫిరోజ్‌ఖాన్, నరేష్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఘనంగా భగత్ సింగ్ 94వ వర్ధంతి

*నేరేడుచర్ల మార్చి 23 ప్రభాతవార్త*

దేశ స్వాతంత్రం కోసం నవ్వుతూ ఉరికంబాలెక్కిన యువకిశోరాలు భగత్ సింగ్ రాజగురు సుఖదేవుల 94 వర్ధంతిని సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించారు, భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు, సిపిఎం పట్టణ కార్యదర్శి కొదమగుండ్ల నగేష్ మాట్లాడుతూ గొప్ప స్వతంత్ర పోరాట యోధులు భగత్ సింగ్ అన్నారు , ఈ కార్యక్రమంలో కుంకు తిరుపతయ్య నీల రామ్మూర్తి కొండపల్లి వరలక్షి మ్మ పాతూరి శ్రీనివాసరావు ఎస్.కె ఆఫీస్ సట్టు శీను గుర్రం యేసు బొల్లెపల్లి శ్రీను కోదాటి సైదులు ఎస్.కె అబ్బాస్ పాల్గొన్నారు




## నేడు ముకుందాపురం సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరా లో అంత రాయం

*నేరేడుచర్ల మార్చి 23 ప్రభాతవార్త*

నేరేడుచర్ల మండలం ముకుందాపురం 33/11కెవి సబ్ స్టేషన్ లో ఈనెల 24న సాయంత్రం 3 గంటల నుండి 6 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని నేరేడుచర్ల ట్రాన్స్ కో ఇన్ చార్జి ఏఈ పందిరి శ్రీనివాస్ ఆదివారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు. వేసవిలో విద్యుత్ సరఫరాకు ఎటువంటి ఆటంకం జరగకుండా సబ్ స్టేషన్ లో నూతన బ్రేకర్ ఏర్పాటు చేయు పనులు చేపడుతున్నందున విద్యుత్ సరఫరాను నిలిపివేసినట్లు వినియోగదారులు సహకరించాలని కోరారు.

## భక్తిశ్రద్ధలతోస్వామి వారికి నిత్య కళ్యాణం



*మఠంపల్లి. మార్చి 23 ప్రభాతవార్త:*

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్షి మ్మనరసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్షి మ్మ చెంచులక్షి మ్మ సమేత శ్రీ లక్షీ మ్మనరసింహస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు ,అర్చనలు నిర్వహించారు స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్‌కుమార్ ,ఆలయ కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకు లు పద్మనాభచార్యులు, రామాచార్యులు, లక్షీ మ్మనరసింహమూర్తి, బద్రి నారాయణచార్యులు, ఆలయ సిబ్బంది,భక్తులుపెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## సామాజిక సేవ దృక్పథాన్ని అలవర్చుకోవాలి




*గరిడేపల్లి ,మార్చి23 ,ప్రభాతవార్త :*

ప్రతి ఒక్కరు సామాజిక సేవ దృక్పథాన్ని అలవాటు చేసు కోవటం ద్వారా విద్యార్థి భవిష్యత్తుకు పునాది వేస్తుందని హుజూర్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఎస్ రామారావు అన్నారు . ఆదివారం గరిడేపల్లి మండలంలోని రాయినిగూడెం జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో జాతీయ సేవా పథకం విభాగం 1 ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరం ను నిర్వహించారు . ఈ సంధర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ సమాజ సేవ ద్వారా విద్యార్థుల వ్యక్తిత్వవికాస అభివృద్ధి అవుతాయని అన్నారు. విద్యార్థులను విద్యాసంస్థల్లో చదువుతున్నప్పుడే వారిని సమాజ సేవ వైపు మళ్లించడానికి ఉన్నత విద్యా వ్యవస్థకు సంబంధించిన కార్యకలాపాలను విస్తరించడానికి ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందన్నారు .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జెడ్పిహెచ్ఎస్ హెచ్ఎం నాగమణి మాట్లాడుతూ తోటి వారికి సేవ చేయడం సమాజంలో పౌరులుగా మనందరి బాధ్యత" ఇలాంటి అవకాశాలు విద్యార్థి దశలోనే అలవాటు చేసుకోవాలని అన్నారు . గ్రామంలో పరిశుభ్రత, ఆరోగ్యం, పారిశుధ్యం పలు అంశాలపై అవగాహన కల్పించాలని కోరారు . జాతీయ సేవా పథకం క్యాంపు ఏడు రోజులపాటు నిర్వహించనున్నట్లు ప్రిన్సిపల్ ఎస్ రామారావు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు బి నాగార్జున, ఎస్ బాలరాజు, జువాలజీ లెక్చరర్ డాక్టర్ నాగేష్,బి సైదా నాయక్

# ఎస్సీ వర్గీకరణ, బీసీ రిజర్వేషన్ అమలు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వం కే సాధ్యం

మోతె.. మార్చి 23 ప్రభాత వార్త

..మండల పరిధిలోని సిరికొండ గ్రామంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కీసర సంతోష్ రెడ్డి కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ, బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లకు అసెంబ్లీ ఆమోదం తెలిపిన సందర్భంగా ఆదివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం అరటి పండ్లు, స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వారు కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిన విధంగా ఎస్సీ వర్గీకరణకు, బీసీ లకు 42శాతం రిజర్వేషన్ కల్పిస్తూ అసెంబ్లీ ఆమోదం తెలపడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. పది సంవత్సరాలుగా గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేయని పనులను కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తుందని, గత ప్రభుత్వాలు ఎస్సీ, బీసీలను ఓట్ల కోసం వాడుకున్నారు తప్ప వాళ్ళ రాజ్యాంగబద్ధంగా వారికొచ్చే రిజర్వేషన్లు ఏనాడు తమరు చేయలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం అమలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ



అధ్యక్షుడు నందిగామ కృష్ణారెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ రాజిరెడ్డి, సూర్యాపేట జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గునగంటి నాగరాజు గౌడ్, మండల యూత్ కాంగ్రెస్ వెలుగు వీరన్న, మాజీ ఉప సర్పంచ్ బోర్ర మధుసూదన్, సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్ గణేష్ గౌడ్, సీనియర్ నాయకులు ఉప్పల వీరస్వామి, గునగంటి వెంకటనారాయణ గౌడ్, కాంపాటి కృష్ణయ్య, గ్రామ యూత్ అధ్యక్షుడు బోర్ర వెంకటేష్, నాయకులు వినోద్, రాకేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన10వ తరగతి స్నేహితులు

ఆత్మకూరు(ఎం) మార్చి 23 ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని ఇందిరా నగర్ కాలనీ చెందిన రాగటి ఆదినారాయణ డ్రైవర్ గా పని చేస్తూ జీవనం సాగిస్తూ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందన సంఘటన తెలిసిందే. వారి కుటుంబనికి ఆత్మకూరు(ఎం) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2000 2001 బ్యాచ్ కు చెందిన 10వ తరగతి విద్యార్థులు నగదు రూపంలో రూ.70,000 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ఆదివారం అందచేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా అతని స్నేహితులు మాట్లాడుతూ తమ చిన్ననాటి స్నేహితుడు తమరిని వదిలి వెళ్లడం ఎంతో బాధాకరంగా ఉందని అన్నారు. జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో 10వ తరగతి వరకు కలిసి చదివిన అందరితో కలుపుగోలుగా ఉండేవాడని గుర్తు చేసుకున్నారు. స్నేహితుని కుటుంబానికి అన్నివిధలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చెరుకు వెంకటేశ్వర్లు, రాగటి సత్యనారాయణ, యేలగంధుల శ్రీనివాస్, ఎద్దు మచ్చగిరి, యాస రవి, మురారిశెట్టి వేంకటేశ్వర్లు, పొన్నబోయిన మహేష్, కుర్రేముల ప్రసాద్, బూడిద రాజు, మేకపోతుల స్వామి, బబ్బురి నాగరాజు, మహేశ్వరం అనంద్, వెల్మకన్నె ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ జన్మదిన వేడుకలు

మోత్కూర్ మార్చి 23ప్రభాతవార్త



ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరి గారి ప్రీతం జన్మదిన వేడుకలు అంబేద్కర్ చౌరస్తా వద్ద జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పైళ్ల సోమిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆదివారం నాగరి గారి ప్రీతం, జన్మదిన సందర్భంగా అంబేద్కర్ చౌరస్తా, వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వంగాల సత్యనారాయణ మండల ప్రధాన కార్యదర్శి జినికల కనకయ్య మాజీ సర్పంచ్ లు తండా సత్తయ్య, చేతరాసి వీరస్వామి, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షురాలు అన్నెపు పద్మ, మార్కెట్ డైరెక్టర్ సమీరుద్దీన్, మండల ఉపాధ్యక్షుడు పమునుగుళ్ల రవి, మండల కాంగ్రెస్ కార్యదర్శులు కప్పే వెంకన్న !! బత్తిని శేఖర్, టౌన్ కాంగ్రెస్ నాయకులు కారుపోతుల వెంకన్న గౌడ్, పురుగుల నర్సింహ, గడ్డం లక్ష్మయ్య, ఎండి ఆయాజ్, మాజీ యూత్ అధ్యక్షుడు మెంట నగేష్, ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షుడు నిమ్మల శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఏరసానిపల్లి సందీప్, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు అవిశెట్టి కిరణ్, ఆకుల రవి, మైనార్టీ అధ్యక్షుడు ఎండి బాబర్, అన్నెపు నర్సింహ, గణగాని నగేష్, ఎండి జానీ, అన్నెపు సతీష్ దాసరి ప్రవీణ్, గోపాల్దాస్ భిక్షం, కొక్కుల సత్యనారాయణ, మునిర్, సామల ప్రకాశ్ రెడ్డి, అమీర్, కూర్మిళ్ల రాములు, అబ్బాస్, నల్ల రామ నర్సయ్య, తొంట నరేష్, ఊర సోమయ్య, నిమ్మల రమేష్, గణపాక నవీన్, సలీం, బుర్ర కిషోర్, దేశపాక వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు..

# నిరుపేద ప్రజలకు ఉచిత వైద్యం అందించడమే లైన్స్ క్లబ్ లక్ష్యం

వేములపల్లి,మార్చి 23:ప్రభాతవార్త:

వేములపల్లి మండలం రావులపెంట గ్రామంలో ఆదివారం సూర్యాపేట లయన్స్ క్లబ్ వారి అధ్వర్యంలో అవిరెండ్ల సైదులు సహకారంతో ఉచిత కంటి వైద్య మెగా శిబిరం నిర్వహించారు. గ్రామంలో కంటి చూపు సమస్య ఉన్న 60 మందికి పరీక్షలు నిర్వహించారు. వీరిలో 10 మందికి కంటి ఆపరేషన్ నిమిత్తం 24 తేదీన సూర్యాపేట లయన్స్ క్లబ్ హాస్పటల్ లో ఉచితంగా ఆపరేషన్ చేయిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తన స్వగ్రామంలో వైద్య శిబిరం నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని ,తన గ్రామ ప్రజల కంటి చూపు మెరుగుపరచడంలో తన వంతు పాత్ర పోషించటం ఎంతో సంతోషకరంగా ఉందని తన భావాన్ని వ్యక్తం చేశారు. అలాగే ఈ యొక్క నిర్వహణకు సహకరించిన వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ హాస్పిటల్స్ సిబ్బంది గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## సూర్యాపేట వార్త



# చక్రయ్య కుటుంబాన్ని పరామర్శించిన మార్కెట్ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి

.నూతనకల్.. మార్చి 23 ప్రభాతవార్త.



.ఇటీవల హత్యకు గురైన మండల పరిధిలోని మిర్యాల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మెంచు చక్రయ్య కుటుంబాన్ని తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, నూతనకల్ మాజీ సర్పంచ్ తీగల కరుణ శ్రీ గిరిధర్ రెడ్డి దంపతులు ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుడు చక్రయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి ఘన నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం 30 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు దరిపెల్లి వీరన్న, నాయకులు కనకటి పల్ల వెంకన్న, అనంతుల శ్రీను, మాతంగివెంకన్న, మహేష్, ఆగిరెడ్డి, మల్లేష్, నరేష్, రాజు, మల్లయ్య, శ్రీశైలం, రాము, శ్రీధర్, లింగయ్య, వెంకన్న, తదితర కాంగ్రెస్ పార్టీనాయకులు, కుటుంబ సభ్యులు మెంచు జయమ్మ, గునుగంటి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# సహచర మిత్రుడికీ రూ. 1.10 లక్షల ఆర్థిక సహాయం

చౌటుప్పల్, 23 ప్రభాతవార్త.

చౌటుప్పల్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 199495



సంవత్సరం పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థి, సహచర మిత్రుడు గోశిక గణేష్ కుమార్ గత మూడు నెలలుగా అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న సహచర మిత్రులు ఆదివారం కలిసి సహచర మిత్రున్ని పరామర్శించి వైద్య ఖర్చుల కోసం తమ వంతుగా రూ. 1.10 లక్షల ఆర్థిక సహాయం చేశారు. గణేష్ కుమార్ కు తాము అండగా నిలబడతావని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో తోటి సహచర మిత్రులు దేప రాజు, బొమ్మిరెడ్డి వెంకట్ రెడ్డి, వరగంటి శ్రీనివాస్, గోశిక భాస్కర్, బడుగు రవికుమార్, కోణం శ్రీనివాస్, గట్టు వినోద్, బోయపల్లి కరుణాకర్ రెడ్డి, కొలను కృష్ణారెడ్డి, గంజి కృష్ణ, కంచర్ల వెంకట్ రెడ్డి, కంచరకుంట్ల ఉదయభాస్కర్ రెడ్డి, తడకమళ్ళ శివకుమార్, గోశిక బాలనరసింహ పాల్గొన్నారు.

# యువతకు ఆదర్శప్రాయుడు భగత్‌సింగ్

హుజూర్‌నగర్ రూరల్,మార్చి23,ప్రభాతవార్త:

భగత్‌సింగ్ చూపినమార్గం యువతకు ఆదర్శమని ఆయన స్ఫూర్తితో ప్రజలు, కార్మికులు పోరాటాల్లోకి రావాలని సిపియం పార్టీ మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్ అన్నారు. ఆదివారం భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్ ల 94వ వర్ధంతి సందర్భంగా మండలంలోని అమరవరం లో భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సంధర్భంగా హుస్సేన్ మాట్లాడుతూ స్వాతంత్రపోరాట సమయంలో భగత్‌సింగ్ పాత్ర మరువలేనిదని ఆయన ఆశయాలను యువత స్ఫూర్తిగా తీసుకోని కొనసాగించాలని కోరారు. పోరాడటం ద్వారానే హక్కులను సాధించుకోవచ్చని ఆయన అన్నారు. నివాళులు అర్పించినవారిలో షేక్ సైదా, వీరస్వామి, గోపి, అంజిరెడ్డి, నరసింహారావు, బాలయ్య, నరసింహారెడ్డి, నరేష్, వినోద్ తదితరులు పాల్గొన్నారు

# ఐకమత్యంతో సేవా కార్యక్రమాలను చేపట్టాలి

నార్కట్‌పల్లి ప్రభాతవార్త మార్చి 23



సేవా ప్రేమ గుణాలకు ప్రతీకలమయిన ఆర్యవైశ్యులం ఐకమత్యంతో సేవా కార్యక్రమాలలో పాల్గొని సమాజంలోని అన్ని వర్గాలకు ఆదర్శంగా నిలుస్తూ మండలంలోని ఆర్యవైశ్యుల అభివృద్ధికి నూతన కమిటీలు కృషి చేయాలని జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు తేలుకుంట్ల చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. ఆదివారం ఆర్యవైశ్య మహాసభ నార్కట్పల్లి మండల, పట్టణ, యువజన మహిళా విభాగాల నూతన కమిటీల ఎన్నికలకు ఆయన పరిశీలకులుగా హాజరయి మాట్లాడారు. స్థానిక వాసవి భవన్లో జరిగిన ఎన్నిక కార్యక్రమానికి రాష్ట్ర నాయకుడు కాచం సత్యనారాయణ, జయిని రాములులతో కలిసి పరిశీలకులుగా హాజరయ్యారు. ఎన్నికల ప్రక్రియలో భాగంగా నూతన కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఆర్యవైశ్య మహాసభ మండల నూతన అధ్యక్షుడిగా బిల్లకంటి శ్రీకాంత్, గౌరవ అధ్యక్షునిగా ఇదుకుల్ల బిక్షమయ్య, పట్టణ అధ్యక్షునిగా పసునూరి శ్రీనివాసులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. యువజన విభాగం మండల అధ్యక్షునిగా ఇదుకుళ్ళ సంపత్, గౌరవ అధ్యక్షునిగా సల్లా సతీష్, ఉపాధ్యక్షునిగా బండారు సుధీర్, రంగా వెంకటేశ్వర్లు, కార్యదర్శి రేపాల శివశంకర్, సభ్యులుగా బండారు శేఖర్, పసునూరి శివరాం, తడకమళ్ళ వీరప్రసాద్, రంగా సాయి కృష్ణ, రంగా రాజులతో కమిటీ ఏర్పడింది. అదేవిధంగా యువజన విభాగం పట్టణ కమిటీ నూతన అధ్యక్షునిగా పసునూరి సంపత్ కుమార్, గౌరవాధ్యక్షునిగా రంగ మహేష్ కుమార్, ఉపాధ్యక్షుడిగా బండారు సందీప్, కోశాధికారిగా గట్టు వికాస్, కార్యదర్శి గార్రె వెంకన్న, సభ్యులుగా బండారు రవిశంకర్, అర్థం ఫణిందర్, రంగా దేశ సాయిలతో కమిటీ ఏర్పడింది, మహిళా విభాగం మండల అధ్యక్షురాలిగా కర్నాటి రమాదేవి, కార్యదర్శి బండారు కవిత, కోశాధికారి బిల్లకంటి గీత, ఉపాధ్యక్షులుగా నల్లగొండ గీత, బండారు రాధిక, రంగా సుజాతలు ఎన్నికయ్యారు. మహిళా విభాగం పట్టణ కమిటీ అధ్యక్షురాలుగా నల్లగొండ స్వాతి, ఉపాధ్యక్షురాలిగా మురారిశెట్టి దివ్య, కార్యదర్శి గర్రె కళావతి, కోశాధికారి బాశెట్టి పద్మ, బండారు సంధ్య, రంగా శైలజలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన కమిటీలు బాగా పని చేసి ఆర్యవైశ్య మహాసభ గౌరవాన్ని పెచాలని, ఆర్యవైశ్యుల అభ్యున్నతికి కృషి చేయాలని పరిశీలకులు సూచించారు. ఈ కార్యక్రమంలో సంఘం మాజీ అధ్యక్షుడు పాల్వాయి భాస్కరరావు, నాయకులు దోసపాటి ప్రసాద్, చల్లా వాసుదేవ్, దేవరశెట్టి నారాయణ తదితరులు పాల్గొన్నారు. మండల పట్టణ ఆర్యవైశ్యులు పెద్దఎత్తున కార్యక్రమంలో పాల్గొని నూతన కమిటీలకు శుభాకాంక్షలు తెలిపారు.

## అన్నదాన కార్యక్రమానికి చేయూతనిచ్చిన శ్రీను

నార్కట్‌పల్లి ప్రభాతవార్త మార్చి 23




నార్కెట్‌పల్లిలో ప్రతిరోజు నిరుపేదలకు నిస్సహాయులకు వంద మంది ఆకలిని 'మనం' స్వచ్ఛంద సంస్థ ద్వారా కడుపు నిండుతున్న సంస్థ మెదలు పెట్టినప్పటి నుంచి తన వంతుగా పట్టణానికి చెందిన రావుల శ్రీను 20 క్వింటాళ్ళ బియ్యం సంస్థకి దానం చేశారు. శ్రీను తన భార్య పుట్టినరోజు సందర్భంగా స్వయంగా అన్నదానంలో పాల్గొని అందరికీ అందజేశారు. మహా పుణ్య కార్యక్రమం అయిన అన్నదానం కార్యక్రమం కి ఎంత విలైతే అంత సహకారం అందజేయడానికి తాను సిద్ధం అని తెలియజేశాడు. మనం స్వచ్ఛంధ సంస్థ వ్యవస్థాపకుడు దైదా నాగరాజు రావుల శ్రీను చేస్తున్న సహాయానికి అభినందలు తెలియజేసి ఆయన ఎంతో ందికి ఆదర్శం అని కొనియాడారు. కార్యక్రమంలో గుంటూరి ఈశ్వర్, అభి, నరేందర్, నవీన్, మనోజ్ తదితులున్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నార్కట్‌పల్లి ప్రభాతవార్త మార్చి 23



మండలంలోని అక్కేనపల్లి గ్రామానికి చెందిన శ్రీ సాయి విద్యా మందిర్ 2007-2008 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం చిట్యాల మండలంలోని రిసార్ట్‌లో ఆదివారం ఘనంగా నిర్వహించడం జరిగింది. తమ పాఠశాలతో తోటి పూర్వ విద్యార్థులతో ఉన్న జ్ఞాపకాలను పంచుకున్నారు. ఆపాత మధురాలను పంచుకుంటూ నేటి వారి జీవితంలో ఉన్న పరిస్థితులు స్థితిగతులను పంచుకున్నారు. ఈ కార్యక్రమం విద్యార్థులు రాజు, నరేష్, దుర్గా, శ్రీకాంత్, మధుకర్ రెడ్డి, ఆఫ్రిన్, సంధ్య, స్వాతి, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా భగత్‌సింగ్ వర్ధంతి వేడుకలు

నార్కట్‌పల్లి ప్రభాతవార్త మార్చి 23




నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలో జరిగిన భగత్ సింగ్ 94వ వర్ధంతి సందర్భంగా నార్కట్‌పల్లి మండల కేంద్రంలో ఘనంగా ర్యాలీ నిర్వహించి ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ర్యాలీకి మాజీ ఎస్ఎఫ్ఐ నాయకులు, పట్టణ యువత అధిక సంఖ్యలో పాల్గొని భగత్ సింగ్‌కు నివాళులు అర్పించి ఆయన స్వాతంత్ర్య పోరాట సమయంలో చేసిన సాహసాలను గుర్తుచేసి కొనియాడారు.

## స్వామి వారికి వాహన సేవ పీట బహుకరణ

నార్కట్‌పల్లి ప్రభాతవార్త మార్చి 23



నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలోని శ్రీ వారిజాల వేణుగోపాలస్వామి దేవస్థానం నందు చెరువుగట్టు దేవాలయ మాజి చైర్మన్ ఎంపీటీసీ మేకల అరుణ రాజిరెడ్డి ఆదివారం దేవాలయానికి విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారికి వాహన సేవపీటను బహుకరించారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ చైర్మన్ దోసపాటి ప్రసాద్, కమిటీ సభ్యులు వారి దంపతులను ఘనంగా సన్మానించి ధన్యవాదాలు తెలిపారు.




## ప్రాణాలు తీస్తున్న రోడ్డు పనులు

నార్కట్‌పల్లి ప్రభాతవార్త మార్చి 23



మండలంలోని యల్లారెడ్డిగూడెం గ్రామంలోని 11వ వార్డులో ఆరు నేలల నుండి సర్వీస్ రోడ్లు పూర్తి చేయకపోవడం వల్ల అక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. గాయాల కావడంతో పాటు ప్రాణాలు కూడా కోల్పోయిన సంఘటనలు జరుగుతున్నా ఎవ్వరూ పట్టించుకోకపోవడం పట్ల స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎవ్వరికి విన్నవించినా పట్టించుకోకపోగా కనీసం అక్కడ ఏంటి సమస్య అని కూడా తెలుసుకోవడానికి ప్రయత్నించడంలేని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వార్డు మొత్తం మురికిగా ఉండి సరిగా నడవడానికి కూడా రావడం లేదు, పెద్దవాళ్లకి , పిల్లలకి అందరికీ ప్రాణాలు అరిచేతుల్లో పట్టుకుని నడుస్తున్నారని వారు అన్నారు. ఇటీవలి యెల్లెందుల రమాదేవి రోడ్డు కరణంగా కింద పడి 3 కుట్లు పడ్డాయి, మేడి బిక్షంకి 6 కుట్లు పడ్డాయి, పిట్టల రామలింగయ్య ఈ రోడ్డు కారణంగా కింద పడి అనరోగ్యంతో మరణించడమే కాకుండా , చిక్కుళ్ళ రాములు కళ్ళు కనపడని కారణంగా అసలు అటు నడవడం కూడా లేదని స్థానికులు తెలిపారు. గ్రామపంచాయితీ సిబ్బందికి చాలాసార్లు వివరించినా కూడా ఎవ్వరు స్పందించడం లేదని, ఇప్పటి వరకు నలుగురు కార్యదర్శులని తీస్కోని వెళ్ళినకూడా రోడ్డు ఇంకా బాగుచెయ్యలేదు, దీని గురించి త్వరగా స్పందించాలని మాజి వార్డు సభ్యులు అంతటి సత్యనారాయణ కోరారు.

## కోళాయిలో మురికిని శుభ్రపరచాలి

నార్కట్‌పల్లి ప్రభాతవార్త మార్చి 23

ప్రసిద్ధ శైవ క్షేత్రం చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి చెరువుగట్టు కొళాయిలో పేరుకుపోయిన చెత్త చెదారంను వెంటనే శుబ్రపరచాలని కొందరు భక్తులు అధికారుల దృష్టికి తీసుకువెళ్ళారు. నిత్యం ఎంతో మంది భక్తులు వస్తూ ఉంటారు కావున వారిని రోగాల బారిన పడకుండా చర్యలు చేపట్టాలని అధికారులను కోరారు.

## సర్వీస్ రోడ్ డ్రైనేజీ పనులు వెంటనే పూర్తి చేయాలని సిపిఎం బిఎస్పి ఆధ్వర్యంలో ధర్నా

నార్కట్‌పల్లి ప్రభాతవార్త మార్చి 23



ఎల్లారెడ్డిగూడెంలో రోడ్డు వెంబడి నిర్మిస్తున్నటువంటి డ్రైనేజీ మరియు సర్వీస్ రోడ్డు పనులను ప్రారంభించి దాదాపు ఆరు నెలలు కావస్తున్నా పనులు ఇంకా పూర్తి కాలేదు. కావున వెంటనే అధికారులు స్పందించి కాంట్రాక్టర్ చే పనులు పూర్తి చేయించాలని, లేనిపక్షంలో ఇక్కడ ఉంటున్నటువంటి ప్రజలు రోగాల బారిన పడే అవకాశం ఉంది వాహనదారులు, బాటసారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు, ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని పనులను వెంటనే పూర్తి చేయాలని లేని పక్షంలో అఖిలపక్షం ఆధ్వర్యంలో ఎమ్మార్వో మరియు జిల్లా కలెక్టర్ గారికి పనులు ఆలస్యానికి గల కారణాలను వివరించడం జరుగుతుంది, అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఎస్పి నాయకులు అశోక్, దిలీప్, వాసుదేవ్, మహేష్, భూపాల్ సిపిఎం నాయకులు కుమ్మరి శంకర్, సత్యనారాయణ, దండు శ్రీను, రవి, నాగరాజు, గ్రామస్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది

# మున్సిపాలిటీ అభివృద్ధికి ఆస్తిపన్ను కీలకం

## సబ్ కలెక్టర్ నారాయణ అమిత్

మిర్యాలగూడ.మార్చి 23 ప్రభాతవార్త

మునిసిపాలిటీకి ఆస్తిపన్ను కీలకమైన ఆదాయ వనరు, రోడ్డు నిర్వహణ, వ్యర్థాల నిర్వహణ, నీటి సరఫరా, ప్రజా భద్రత వంటి ముఖ్యమైన సేవలకు నిధులు సమకూరుస్తుందని మిర్యాలగూడ పట్టణం అభివృద్ధికి తోడ్పడుతుందని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్ అన్నారు. ఆదివారం రాత్రి ఆయన మాట్లాడుతూ చెల్లింపులో జాప్యం నగర అభివృద్ధిని ప్రభావితం చేస్తుందన్నారు. మిర్యాలగూడ మున్సిపాలిటీ, పట్టణ పరిధిలోని ఇంకా ఆస్తి పన్ను చెల్లించని ఆస్తి యజమానులందరు త్వరితంగా ఇంటి, ఆస్తి పన్నును చెల్లించాల్సిందిగా కోరారు. ఆలస్యంగా చెల్లింపులు చేస్తే ప్రభుత్వ నిబంధనల ప్రకారం జరిమానాలు, చట్టపర చర్యలు. ఆస్తి జప్తుకు దారితీయవచ్చు. చెల్లించడంలో విఫలమైతే భారీ జరిమానాలు చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. చాలా కాలంగా చెల్లించాల్సిన పన్నులు ఉన్న ఆస్తులు జప్తును ఎదుర్కోవలసి రావచ్చుఅనేక పద్ధతుల ద్వారా చెల్లింపు వివరాల కోసం మున్సిపల్ కార్యాలయాన్ని లేదా మీ సంబంధిత వార్డ్ ఆఫీసర్ ను సంప్రదించి పిఓఎస్ మిషన్ ద్వారా ఆస్తి పన్ను చెల్లించుకోవచ్చు అన్నారు. అధికారిక వెబ్‌సైట్ కి లాగిన్ అయి మీ ఇంటి నెంబర్ ద్వారా మీ ఆస్తి పన్ను ను చెల్లించుకోవచ్చున్నారు. మీసేవ కేంద్రంను సంప్రందించాలన్నారు. ఆయన వెంట మునిసిపల్ కమీషనర్ ఎండి. యూసుఫ్ ఉన్నారు.

# పోరాటాల ఫలితమే ఉరిశిక్ష

మిర్యాలగూడ. మార్చి 23 ప్రభాతవార్త

పోరాటాల ఫలితంగానే ప్రణయ్ హంతకులకు న్యాయ స్థానం ఉరిశిక్ష జీవిత ఖైదు శిక్ష లు వేసినట్లు కుల వివక్ష పోరాటసంఘము రాష్ట్ర అధ్యక్షులు జయరాజు అన్నారు. ఆదివారం మిర్యాలగూడ లో మాట్లాడుతూ కులాంతర వివాహం చేసుకున్న ప్రణయ్, అమృత కుటుం బ సభ్యుల వ్యక్తిత్వ హననం చేస్తూ కోర్టు తీర్పు పట్ల కొన్ని సోషల్ మీడియా టీవీ లలో తప్పుడు ప్రసారం చేయడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నేరస్తులకు సరైన శిక్ష పడేలా కృషి చేసిన పీపీ నర్సింహా కు కృతజ్ఞతలు తెలిపారు. ఇదే స్ఫూర్తి తో మిగతా కుల దూరహంకార హత్యా కేసుల్లో సత్వర కఠిన తీర్పులు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆ దిశగా కుల నిర్మూలన సంఘాల



ఆధ్వర్యంలో పోరాటాలు సాగిస్తామని అందుకు ప్రజా సంఘాల సభ్యులు కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు అభినవ్ బూరం, డాక్టర్ రాజు, రామయ్య, అలివేలు, కుంద శ్రీనివాస్, మోజం హుస్సేన్, నాగార్జున రావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

బీబీనగర్, మార్చి 23 ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1995 96 బ్యాచ్ కు చెందిన పదవ తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం బీబీనగర్ పట్టణ శివారులో గల మండువ హోమ్స్ లో అధ్యక్షులు కాసుల ఆంజనేయులు గౌడ్ అధ్యక్షతన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తమ విద్యార్థి దశలో తీపి జ్ఞాపకాలను గుర్తుచేస్తున్నారు. తమ బ్యాచ్ లో మొత్తం 116 మందికి సంవత్సర కాలపరిమితితో కూడిన ఆక్సిడెంటల్ ఇన్సూరెన్స్ పాలసీలు చేసుకున్నారు. అందులో పది మందికి బీబీనగర్ మాజీ ఎంపీటీసీ సభ్యులు గోలి నరేందర్ రెడ్డి తన స్వంత నిధులతో చేయించి తన స్నేహితుల పట్ల ఉన్న స్నేహభావాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల ఆసోషియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ ను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలి

కోదాడ, మార్చి 23, ప్రభాతవార్త:

రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యానికి ఎదురు నిలిచిన యువ కెరటం భగత్ సింగ్ అని వారి ఆశయ సాధన కోసం యువత ముందుకు రావాలని సిపిఎం జిల్లా నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. భగత్ సింగ్ వర్ధంతిని పురస్కరించుకొని ఆదివారం పట్టణం లోని ఖమ్మం క్రాస్ రోడ్ భగత్ సింగ్ సెంటర్లో సిపిఎం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ స్వతంత్రం కోసం బ్రిటిష్ సామ్రాజ్యవాదులపై తిరుగుబాటు చేసి 23 ఏళ్ల అతి చిన్న వయసులోనే ఉరికొయ్యను ముద్దాడాడు. 1931 మార్చి 23 రాత్రి 7:30 గంటలకి భగత్ సింగ్ తో పాటు సుఖదేవ్ రాజు గురువులను హుస్సేన్ సవాల్ చేల్లో బ్రిటీష్ పాలకులు ఉరి తీశారు . ఉరి ఎదురుగా కనిపిస్తూన్నా వారు అధైర్య పడలేదని చిరునవ్వుతోనే మృత్యును కౌగిలించుకొని దేశ స్వతంత్రం కోసం తమ పాణాలను అర్పించారని, తుది శ్వాస వరకు భారతీయ సమాజంలో పెరుగుతున్న మతతత్వ స్వభావాన్ని విమర్శించిన నాస్తికవాది భగత్ సింగ్ అన్నారు.



బ్రిటిష్ సామ్రాజ్యవాదం సాగిస్తున్న అరాచకత్వానికి వ్యతిరేకంగా 1929లో ఢిల్లీ సెంట్రల్ అసెంబ్లీపై బతికేశ్వర్ దత్తుతో కలిసి భగత్ సింగ్ బాంబు విసిరారు పారిపోకుండా అక్కడే నిలబడి సామ్రాజ్యవాదం నశించాలి , ఇంక్విలాబ్ జిందాబాద్, విప్లవం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారని వారన్నారు ఈ సందర్భంగా కమ్యూనిస్టులు బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజలను సమీకరించారు. కార్మికులను రైతాంగాన్ని విద్యార్థి యువకులను ఉద్యమంలోకి తీసుకొచ్చేందుకు కృషి చేశారని ఈ స్ఫూర్తితో రాబోయే రోజుల్లో ప్రజా పోరాటాలలో యువతీ యువకులు మహిళలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కోదాడ పట్టణ కార్యదర్శి మిట్ట గనుపుల ముత్యాలు. టౌన్ కమిటీ సభ్యులు దాసరి శ్రీనివాస్, కర్ణకోటి నవీన్, నక్క గోపి, గొర్రె ముచ్చు మరి అన్న, మార్కెట్ యూనియన్ అధ్యక్షులు ఏడుకొండలు, టైలరింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు షేక్ జానీ, సామిల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ఇటికాల శేషయ్య, గంటేల శ్రీను భూమా శ్రీను, వెంకటరత్నం, తదితరులు జోహార్లు అర్పిస్తూ పాల్గొన్నారు.

# ఘనంగా భగత్ సింగ్ 94వ వర్ధంతి




చిలుకూరు మార్చి 23 ప్రభాతవార్త

భారతదేశ స్వాతంత్రం కోసం తన ప్రాణాలను అర్పించిన మహా నాయకుడు కామ్రేడ్ భగత్ సింగ్ అని ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చేపూరి కొండల్ అన్నారు ఆదివారం ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ సెంటర్లో కాగడాల ప్రదర్శన చేసిన అనంతరం భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు కుల మత వర్గ విభేదాలు లేని సమాజం కోసం ఆయన ప్రాణ త్యాగం చేశారని ఆయన ఆశయాలను కార్యరూపంలోకి తీసుకురావడమే నిజమైన నివాళి అవుతుందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మండల అధ్యక్షులు అనంతుల రాము సిరాపురపు శ్రీను మహేష్ మాదారపు వెంకటి ఎస్కె జానీ జగదీషు, లక్ష్మయ్య రఫీ తదితరులు పాల్గొన్నారు. సిపిఎం ఆధ్వర్యంలో. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మండలంలోని మాధవ గూడెం గ్రామంలో భగత్ సింగ్ 94వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు క్రమంలో సిపిఎం మండల కార్యదర్శి నాగేటి రాములు కిరణ్ మల్లయ్య రాములమ్మ తదితరులు ఉన్నారు

# ముస్లింలకు రంజాన్ సరుకుల పంపిణీ

భువనగిరి రూరల్ మార్చి 23 ప్రభాతవార్త



:మండల పరిధిలోని తాజ్పూర్ గ్రామంలో డా. ర్యాకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ముస్లింలకు రంజాన్ తోఫా నిత్యావసర సరుకుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ఉపవాస దీక్షలు పాటిస్తున్న ముస్లిం కుటుంబాలకు, సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా పవిత్ర రంజాన్ మాసంలో నిరుపేద ముస్లిం కుటుంబాలకు తమ వంతు సహాయంగా అందించాలనే లక్ష ్యంతో స్వచ్ఛందంగా సుమారు 110 కుటుంబాలకు నిత్యవసరాలు సరుకులు అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు, మాజీ సింగిల్ విండో చైర్మన్ ఎడ్ల సత్తి రెడ్డి, మాజీ జడ్పిటిసిలు సుబ్బురి బీరు మల్లయ్య, సందెల సుధాకర్, మాజీ ఎంపీపీలు కేశపట్నం రమేష్, అతికిం లక్షీ ్మనారాయణ, పార్టీ ప్రధాన కార్యదర్శి నీలం ఓం ప్రకాష్ గౌడ్, భువనగిరి టౌన్ పార్టీ అధ్యక్షులు ఏవి కిరణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి, మదర్ డైరీ డైరెక్టర్ కస్తూరి పాండు, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అబ్బ గాని వెంకట్ గౌడ్, తాజ్పూర్ మాజీ సర్పంచ్ బొమ్మారం సురేష్, అనంతారం మాజీ సర్పంచ్ చిందం మల్లికార్జున్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఓరగంటి రమేష్ గౌడ్, కుతాటి సురేష్, వల్లపు విజయ్ కుమార్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# జెమిలి ఎన్నికలపై ప్రజలకు అవగాహన కల్పించాలి

## కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసిన జిల్లా కో కన్వీనర్

భువనగిరి రూరల్ మార్చి 23 ప్రభాతవార్త

:మండల పరిధిలోని హనుమాపురం గ్రామంలో ఆదివారం మండల కన్వీనర్ వడ్డే బోయిన వెంకటేష్ అధ్యక్షతన వన్ నేషన్ వన్ ఎలక్షన్ మండల స్థాయి సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా వన్ నేషన్ వన్ ఎలక్షన్ జిల్లా కో కన్వీనర్ కీసరి తిరుమలరెడ్డి హాజరై మాట్లాడుతూ దేశంలో వన్ నేషన్ వన్ ఎలక్షన్ తో భారతదేశానికి కలిగే ప్రయోజనాలపై కార్యకర్తలకు అవగాహన కల్పించి, ప్రజలకు ఎలా వివరించాలో దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చీర్కా సురేష్ రెడ్డి, కో కన్వీనర్ నల్లమస శేఖర్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి మాటూరి అనిల్ గౌడ్, జిల్లా యువ మోర్చ ప్రధాన కార్యదర్శి బుర్గు మణికంఠ, సీనియర్ నాయకులు క్యాసాని శ్రీనివాస్, మట్ట ఆంజనేయులు, సాదినేని ఉపేందర్, సిద్దు , బాల్నరసింహా ఎర్రబోయిన జ్ఞానేశ్వర్, తోటకూర వెంకటేష్, గజ్జి నరేష్. గ్రామ శాఖ బూత్ అధ్యక్షులు బాలకృష్ణ, నాగరాజు కార్యకర్తలు పాల్గొన్నారు.



# రాంరెడ్డికి మంత్రి పొంగులేటి పరామర్శ

కూసుమంచి, మార్చి 23 (ప్రభాతవార్త) :

కూసుమంచి మండల పరిధి పాలేరు గ్రామంలో యడవల్లి రామిరెడ్డి మాతృమూర్తి శనివారం మృతిచెందటంతో సోమవారం రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రామిరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. భద్రమ్మ మృతి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేశారు.

# కొరవడిన అధికారుల పర్యవేక్షణ



## పెట్రోల్‌బంకుల్లో కరవైన కనీస సౌకర్యాలు

## నిబంధనలకు తిలోదకాలిస్తున్న నిర్వాహకులు

## అందుబాటులో లేని మరుగుదొడ్లు,

## ఫిర్యాదుల బాక్స్‌లునిరుపయోగంగాగాలి నింపే యంత్రాలు

## కొలతల్లో తేడాలుపట్టించుకోని అధికారులు

## వినియోగదారులకు తప్పని శట గోపం

భువనగిరి, మార్చి 23 ప్రభాతవార్త :

పెట్రోల్ బంకుల్లో వినియోగదారులకుచట్టబద్ధంగా అందించాల్సిన సేవలను నిర్వాహకులు గాలికి వదిలేస్తున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని కొన్ని బంకుల్లో మాత్రమేసౌకర్యాలు కనిపిస్తున్నా చాలా చోట్ల నిబంధనల ప్రకారంకల్పించాల్సిన మౌలిక సదుపాయాలకు తిలోదకాలుఇస్తున్నారు. పెట్రోల్ బంకుల్లో ఇంధనాన్ని విక్రయించడమేకాదు.. వినియోగదారులకు వాటిల్లో కల్పించాల్సిన మౌలిక సదుపాయాలపై కేంద్ర ప్రభుత్వం స్పష్టమైన మార్గదర్శకాలను జారీచేసినా అవి ఎక్కడా అమలుకు నోచుకోవడంలేదనివాహనదారులుఆరోపిస్తున్నారు. తనిఖీ చేయాల్సిన అధికారులు సైతం ఏమైనా ఫిర్యాదులు వస్తే తప్ప అటువైపు కన్నెటి చూసే సాహసం చేయలేకపోతున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. కాగా జిల్లాలో కొన్ని పెట్రోల్‌బంకుల్లో నకిలీ ఎలక్ట్రానిక్ చిప్ లు అమర్చి తక్కువపరిమాణంలో పెట్రోల్, డీజిల్ కొడుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. పెట్రోల్ బంకుల్లో సౌకర్యాలు కరవడంతోపాటు బంకులపై పర్యవేక్షణ కొరవడినట్లు స్పష్టంగా కనిపిస్తుంది .పెట్రోల్ బంకుల్లో వినియోగదారులవాహనాల టైర్లకు గాలిని ఉచితంగా నింపాలి. ప్రతీబంకులో గాలి నింపే యంత్రం విధిగా ఉండాలి. వాహనదారుల టైర్లలో గాలి నింపమని కోరితే కొన్ని బంకుల్లోనిర్వాహకులు నిరక్ష్యం చేస్తున్నారు. యంత్రం పనిచేయడం లేదని, సిబ్బంది లేరని తప్పించుకుంటున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా రాజధానికి సమీపంగా ఉండడంతో పాటు రెండు ప్రధానమైన జాతీయ రహదారులు ఉండడంతో నిత్యం భారీ వాహనాలు రవాణా జరుగుతుంది . జిల్లాలో 142 పెట్రోల్ బంకులు ఉండగా అందులో అడ్డగూడూరు మండలంలో ఐదు ,ఆలేరు మండలంలో 8 ,ఆత్మకూరు మండలంలో మూడు, భువనగిరి మండలంలో 24, బీబీనగర్ వ 12, బొమ్మలరాముల మండలంలో 6, చౌటుప్పల్ మండల ంలో 25 ,గుండాల మం డలంలో ఒకటి ,మోటకొండూరు మండలంలో నాలుగు, మోత్కూరు మండలంలో 10 ,నారాయణపురం మండలంలో ఐదు, పోచంపల్లి మండలంలో ఐదు ,రాజాపేట మండలంలో నాలుగు, రామన్నపేట మండలంలో ఐదు, తుర్కపల్లి మండలంలో ఆరు, వలిగొండ మండలంలో 11, యాదగిరిగుట్ట మండలంలో ఎనిమిది చొప్పున పెట్రోల్ బంకులు నిర్వహిస్తున్నట్లు అధికారులకు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. జిల్లా కేంద్రం నుంచి నిత్యం అనేక భారీ వాహనాలు రాజధానికి చేరుకుంటున్న సందర్భంలోబంకుల్లోకి లారీలు, ట్రక్కుల వంటి భారీ వాహనాలువస్తుంటాయి. వాటికి సైతం గాలి నింపేందుకు నిర్వాకులు తిరస్కరిస్తున్నారు. చాలాచోట్ల యంత్రాలు కనిపించకుండా ఏర్పాటు చేసి వాడకుండా వదిలేస్తున్నారు.కొన్ని బంకుల్లో టైర్లకు గాలి నింపేందుకు సిబ్బందిడబ్బులు వసూలు చేస్తున్నారన్న ఆరోపణలు లేకపోలేదు.గాలి యంత్రాలను బంకు నిర్వాహకులుసొంత ఖర్చుతో ఏర్పాటు చేసినవి కావు. చమురు సంస్థలేఏర్పాటు చేస్తాయి. అలాగే ట్యూబ్స్ టైర్లలో నైట్రోజన్ నింపాలి. ఇటువంటి సౌకర్యాలు జిల్లాలో పెట్రోల్ బంకుల్లో కనిపించావు .ప్రతీ బంకులో మరుగుదొడ్లు అందుబాటులో ఉంచాలని ప్రభుత్వం నుంచి స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినప్పటికీచాలామంది బంకుల నిర్వాహకులు నిబంధనలను పట్టించుకోవడం లేదు. వేసవి కాలంలో ఎండలో ప్రయాణిస ్తాఇంధనంనింపుకునేందుకు బంకులకు వచ్చేవారుదాహార్తి తీర్చుకోవడానికి సహజంగానే తాగునీటి కోసంచూస్తారు. కానీ ఆ సౌకర్యం లేకపోవడంతో బయటనేవాటర్ బాటిళ్లు కొనుగోలు చేసి దప్పిక తీర్చు కోవలసిన దుస్థితి నెలకొన్నది.మచ్చుకు కనిపించని ఫిర్యాదుల పెట్టె ?ప్రతీ బంకులో ఫిర్యాదు పెట్టే లేదా రిజిస్టర్ అందుబాటులో ఉంచాలి.. కొన్నిలు పెట్టారు కానీ.. వాటి నిర్వహణ మరిచారు. మరికొన్నిచోట్ల ఫిల్లింగ్ యంత్రాల వరకే పైకప్పు ఉండడంతో వాహనదారులు ఇంధనం నింపుకోవడానికి నిప్పులకొలువుల మండే ఎండలోనే క్యూ వరసలో నిలబడి వాహనాల్లో పెట్రోల్ పోసుకోవాల్సిన దుస్థితి నెలకొన్న పర్యవేక్షణ చేయాల్సిన అధికార యంత్రాంగం మౌలిక సదుపాయాలను విస్మరించిన బంకులనిర్వాహకుల శాఖపరమైన చర్యలు తీసుకోకుండా మొక్కుబడి తనికిలు చేస్తున్నారన్న విమర్శలు వెలువెత్తుతున్నాయి. పెట్రోల్ బంకుల్లో పని చేసే కొందరు సిబ్బంది వినియోగదారుల పట్ల తరుచూ దరుసుగా ప్రవరిస్తున్నట్లు ఫిర్యాదులున్నాయి. అడ్రస్ లేని తనిఖీలు ...పెట్రోల్ బంకుల్లో సేవలపై సంబంధిత అధికారులుపెద్దగా పట్టించుకోవడం లేదు. తనిఖీలు కూడా చేయడంలేదు. పెట్రోల్ బంకుల వద్ద వినియోగదారులు తమకుజరిగిన నష్టంపై ఆందోళన చేసినప్పుడు మాత్రమేహడావుడి చేస్తున్న అధికారులు ఆ తర్వాత ఆటువైపుకన్నెత్తి చూడడం లేదు. అధికారులు తనిఖీ చేసి లేకుంటేజరిమానా విధించవచ్చు. లేదా బంకులను మూసివేవచ్చు. తనిఖీలు చేయాల్సిన అధికారులు సైతం ఫిర్యాదులు వస్తే తప్ప క్షేత్రస్థాయిలోకి వెళ్లి పరిశీలనలు చేయడం లేదని విమర్శలు లేకపోలేదు.వీరికి ఫిర్యాదు చేయవచ్చు...బంకుల్లో సౌకర్యాలు లేకపోతే, కొలతల్లో తేడాలు వచ్చిసెంట్రలైజ్డ్ పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెస్ అండ్ మానిటరింగ్ సిస్టంపోర్టల్లోకి ఫిర్యాదు చేయవచ్చు. ఇంధన సంస్థల సేల్స్ మేనేజర్‌పేరు సెల్ ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చు .ఇవేమీఅందుబాటులో లేకపోతే స్థానిక తహసీల్దార్ కార్యాలయంలోఫిర్యాదు చేయవచ్చు.

# ఉత్సాహభరితంగా అశ్వవాహన సేవ, దోపు ఉత్సవము

మేళ్లచెరువు మార్చి 23 ప్రభాతవార్త

స్థానిక మై హోం ఇండస్ట్రీయస్ మహా సిమెంట్ శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామివారి ఆలయంలో ఆదివారం 27వ కళ్యాణ బ్రహో త్సవముల కార్యక్రమాల్లో భాగంగా అశ్వవాహన సేవ, దోపు ఉత్సవము, తిరువీధి ఉత్సవము, భగవత్ రామానుజాచార్యస్వామివారి అష్టో త్తర శతనామార్చనలు, శ్రీవిష్ణుసహ స్రనామ పారాయణములు, అభిషేకములు, మంగళ హారతులు, పల్లకీ సేవలు, గుడి సేవలు, విశేష అర్చనలు,పూజలు వేద పం డితుల మంత్రోచ్చరణలతో, మేళతాళములతో, మంగళ వాయిద్యములతో ఉత్సాహభరితంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో శ్రీశ్రీశ్రీ త్రిదండిశ్రీమనా న్నరాయణ రామా నుజ చిన జీయర్‌స్వామి,శ్రీశ్రీశ్రీ అహోబిళస్వామి,శ్రీశ్రీశ్రీ త్రిదండి దేవనాధస్వామి,రామానుజదాసులు డాక్టర్ జూపల్లి రామేశ్వరరావు శ్రీ కుమారి,వినోద్‌రావు భార్గ వి,రంజిత్‌రావు రాజిత,రాముురావు మేఘన,శ్యామురావు ఐశ్వర్య,మునగాల రామమోహన్‌రావు అరుణ,ఎరబెల్లి మురళీధరరావు పటేల్,కాచవరపు బాబూరావు నిర్మ ల,చంద్రశేఖర్‌పాండే,నందనముడి శ్రీనివాసరావు అనురాధ,నల్లాన్ చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు,చెట్లూరి వాసుదేవాచార్యులు,బట్టర్ శేషు,ముడుంబై వెంకట కృ ష వరప్రసాదాచార్యులు,శ్రీశ్రీశ్రీ చినజీయర్‌స్వామి వారి శిష్య బృందం,పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# క్రికెట్ మ్యాచ్ బెట్టింగ్స్ మానుకోండి

## తల్లిదండ్రు లు పిల్లలపై నిఘా ఉంచాలి

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

ఐపీఎల్ క్రికెట్ సీజన్ సందర్భంగా యువత, తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పి శ్రీ. కె నరసింహ ఐపిఎస్ గారు ఒక ప్రకటనలో తెలిపినారు. ఎవ్వరూ కూడా క్రికెట్ బెట్టింగ్ లు పెట్టవద్దు అని ఈ సందర్భంగా ఎస్పీ గారు కోరారు. బెట్టింగ్ లు పెట్టడం ఒక చెడు వ్యసనము, ఇది నేరము. బెట్టింగ్ లకు అలవాటు పడితే ఆర్థికంగా నష్టపోతారు ఆత్మహత్యలు చేసుకుని కుటుంబాలు రోడ్డు పాలు చేస్తున్నారు అన్నారు. ఆన్లైన్ బెట్టింగ్ లకు అలవాటు పడితే మళ్ళీ కోలుకోవడం కష్టం అవుతుంది, బెట్టింగ్ ముఠాల నుండి బెదిరింపు వస్తాయి, జీవితం విచ్ఛిన్నం అవుతుంది అని తెలిపినారు. ఐసీసీ నిర్వహించే మ్యాచులు క్రికెట్ ఆట అయితే ఈ ఐపీఎల్ అనేది బెట్టింగ్ తిమింగలాలు నిర్వహించే ఒక వ్యాపారం అన్నారు. ఇంటర్మీడియట్ పరీక్షలు పూర్తి అయి విద్యార్థులు సెలవుల దృష్ట్యా ఖాలీగా అంటారు, ఒక్క పూట బడులు వల్ల సెలవుల ఉన్నాయి, కావున తల్లిదండ్రులు పిల్లల పై దృష్టి పెట్టాలి, వారికి అవసరానికి మించి డబ్బులు సమకూర్చవద్దు అని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. ఈ మ్యాచులు ప్రారంభం అయ్యాక మీ పిల్లల ప్రవర్తనలో ఏదైనా మార్పులు కనబడితే వెంటనే తగిన చర్యలు తీసుకోండి. లేదంటే డబ్బులు, ప్రాణాలు రెండు పోయే అవకాశం ఉంది. ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్ బెట్టింగ్ చేయడం చట్టరీత్యా నేరం. ఎవరైనా ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్ లకు బెట్టింగ్ కు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకొనబడతాయి. ఎవరైనా ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్ లకు బెట్టింగ్ కు పాల్పడితే పోలీస్ వారికీ సమాచారం ఇవ్వాలని ఎస్పి గారు కోరారు.

